ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి

9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 02 సంచిక -327 పేజీలు - 8 వెల - 03/- శనివారం 14 మార్చి 2026

## వర్కింగ్ ఉమెన్స్ కోసం
# సఖినివాస్ హాస్టళ్లు

**ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ... - పరిశ్రమలు, విద్యాలయాలకు పెద్దపీట**

**జల జీవన్ మిషన్‌కు రూ.9,355 కోట్లు,**

**పోలవరం పనుల వేగవంతానికి అదనపు నిధులు**

**కడప జిల్లాలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్‌కు 424 ఎకరాల భూమి కేటాయింపు**

**గిరిజన రైతులకు డ్రిప్ ఇరిగేషన్‌పై 100 శాతం సబ్సిడీకి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం**

**ఉద్యోగంలో ఉన్న మహిళల కోసం రాష్ట్రవ్యాప్తంగా 30 'సఖీ నివాస్' హాస్టళ్లు**

**వివిధ ప్రాంతాల్లో కొత్తగా మూడు కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్**


**అమరావతి, మార్చి 13 రిపబ్లిక్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జల జీవన్ మిషన్,



పోలవరం ప్రాజెక్టు పనుల వేగవంతం, కడప స్టీల్ ప్లాంట్‌కు భూ కేటాయింపులు, గిరిజన రైతులకు సబ్సిడీలు, మహిళల కోసం హాస్టళ్లు వంటి అనేక ముఖ్యమైన ప్రతిపాదనలను ఆమోదించారు. సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు.

రాయలసీమ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు పరిధిలోని పలు గ్రామాల్లో 424.45 ఎకరాల ప్రభుత్వ భూమిని జేఎస్‌డబ్ల్యూ స్టీల్ సంస్థకు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.**మిగతా 2లో..**



# కామాఖ్య-చర్లపల్లి
## అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

**అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు**

**శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మోదీ**



**గువాహటి, మార్చి 13 రిపబ్లిక్ న్యూస్**

అస్సాం అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు. రూ.4,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. షెడ్యూల్ ప్రకారం కోకరార్ఝూర్‌లోని బహిరంగ సభలో మోదీ ప్రసంగించాల్సి ఉన్నప్పటికీ వాతావరణ ప్రతికూలత కారణంగా వేదిక వద్దకు చేరుకోలేకపోయారు. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అస్సాం అభివృద్ధికి రూ.4,500 కోట్లతో పలు పనులు ప్రారంభించామని, ఇందులో రూ.1,100 కోట్లు బోడోలాండ్ ప్రాంతంలోని రోడ్ల కోసం ఖర్చు చేయనున్నామని చెప్పారు. అస్సాం మేళా ఇనీషియేటివ్ మూడో దశలో అస్సాంలో రోడ్ల అనుసంధానం మరింత పటిష్టమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, గౌహతి-న్యూ జల్‌పాయ్‌గురి ఎక్స్‌ప్రెస్‌లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు.**మిగతా 2లో..**



## రైతుల కోసం అనేక కార్యక్రమాలు

**పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణాకు తరలింపు**

**అన్నదాత సుఖీభవ కింద రైతు ఖాతాలో ఏటా 20వేలు జమ**

**సూరంపల్లిలో అన్నదాత సుఖీభవను ప్రారంభించిన సిఎం చంద్రబాబు**

2లో.

## అమరావతిలో బిట్స్ పిలాని ఏఐ క్యాంపస్..

**మంత్రి లోకేశ్‌తో బిట్స్ ప్రతినిధుల భేటీ**

**క్యాంపస్ నిర్మాణ ప్లాన్‌లపై చర్చ**

**వేయికోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడి**

**అమరావతి, మార్చి 13 రిపబ్లిక్ న్యూస్**

రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న బిట్స్ పిలానీ దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్‌గా ఉండబోతోందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు ఆ సంస్థ ప్రతినిధులు స్పష్టం చేశారు. అధునాతన సాంకేతికతో పాటు వ్యవసాయం నుంచి వాతావరణం, ఆరోగ్య సంరక్షణ వంటి కోర్సులు సైతం ఇక్కడ ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి లోకేశ్‌కు వారు వివరించారు. శుక్రవారం ఉండవల్లిలోని **మిగతా 2లో..**



## ఎపి హైకోర్టు జడ్జిగా జస్టిస్ లిసా గిల్ ప్రమాణం

**ప్రమాణస్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్**



**అమరావతి, మార్చి 13 రిపబ్లిక్ న్యూస్**

: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లిసా గిల్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు ఆవరణలో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆమెతో ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు పంజాబ్, హరియాణ రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు నుంచి జస్టిస్ లిసా గిల్ ఏపీ హైకోర్టుకు బదిలీపై వచ్చారు. కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వుల మేరకు ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఏపీ హైకోర్టులో జస్టిస్ లిసా గిల్ సీనియారిటీలో **మిగతా 2లో..**





## సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై
# అభిశంసన

**పార్లమెంటు ఉభయసభల్లో తీర్మాన నోటీసు**

**ప్రవేశపెట్టిన ప్రతిపక్ష సభ్యులు -193 మంది ఎంపీల సంతకాలు**

న్యూఢిల్లీ **మార్చి 13 రిపబ్లిక్ న్యూస్**

దేశ ఎన్నికల ప్రక్రియలో విశ్వసనీయతను కోల్పోయినందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షం పార్లమెంటు ఉభయ సభలలో అభిశంసన నోటీసు ఇచ్చింది. శుక్రవారం తీర్మానం నోటీసును పార్లమెంటు ఉభయ సభల్లోనూ ప్రతిపక్ష పార్టీల సభ్యులు ప్రవేశపెట్టారు. తీర్మానం నోటీసుపై 193 మంది ఎంపీలు సంతకాలు చేశారు. వీరిలో 130 మంది లోక్‌సభ, 63 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. ఈ తీర్మానానికి సంబంధించి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఇచ్చిన నోటీసు లోక్‌సభ సెక్రెటేరియట్‌కు అందిందని, నోటీసు పరిశీలన ప్రక్రియ త్వరలోనే ప్రారంభమవుతుందని**మిగతా 2లో..**

## ఏపీలో రూ.47 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత



**ఎన్టీఆర్ జిల్లా కొండపల్లిలో డ్రగ్స్ తయారీ కేంద్రంపై డీఆర్ఐ దాడులు**

**ఆపరేషన్ 'వైట్ హ్యామర్' పేరుతో రూ.47 కోట్ల విలువైన అల్ప్రాజోలం స్వాధీనం**

**రసాయన పరిశ్రమ ముసుగులో అక్రమ దందా నిర్వహిస్తున్న వైనం**

**20 ఏళ్ల అనుభవమున్న కెమిస్ట్‌తో సహా ఇద్దరు సూత్రధారుల అరెస్ట్**

**హైదరాబాద్‌లో వేర్వేరుగా నలుగురు గంజాయి స్మగ్లర్ల అరెస్ట్**

2లో.

## తిరుమల లడ్డూపై పిటిషన్ కొట్టివేత




2లో.

## నేడు జనసేన ఆవిర్భావ దినోత్సవం

**అల్లూరి జిల్లా గిరిజనలతో నేడు పవన్ భేటీ**

**అమరావతి, మార్చి 13 రిపబ్లిక్ న్యూస్**

మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ శ్రేణులు వేడుకలకు సిద్ధమయ్యారు. అయితే, ఈ ఏడాది పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని గిరిపుత్రుల మధ్య జరుపుకోవాలని పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గంలోని నందిగరువు గ్రామంలో పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. ఈ పర్యటనలో మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొంటారు. గిరిజనుల కష్టసుఖాలను తెలుసుకుంటూనే, వారి మధ్యే పార్టీ ఆవిర్భావ వేడుకలను**మిగతా 2లో..**



# వర్కింగ్ ఉమెన్స్ కోసం సఖినివాస్ హాస్టళ్లు

**మొదటిపేజీ తరువాయి**

రూ.21.30 కోట్ల చెల్లింపుపై ఈ భూమిని ఏపీఐఐసీకి బదలాయించనున్నారు. రెండేళ్లలో ప్లాంట్ ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.


వీటితో పాటు కిమ్స్ ఆసుపత్రికి 2 ఎకరాలు, సంబంధిత ట్రస్టుకు 23 ఎకరాలు, తుళ్లూరు ఎడ్యుకేషన్ సొసైటీకి 3 ఎకరాలు పరిహారంగా కేటాయించారు. బాపట్ల జిల్లాలో లగ్జరీ రిసార్టుల కోసం ఏపీ టూరిజం అథారిటీకి 17 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి 20 ఎకరాలు, నెల్లూరులో ఈఎస్ఐసీ ఆసుపత్రి నిర్మాణానికి ఎకరం భూమిని కేటాయించారు. ముత్తుకూరులో సింగపూర్ కంపెనీ సీఎస్ఆర్ నిధులు రూ.20 కోట్లతో నిర్మించనున్న ఆసుపత్రి కోసం 86 సెంట్ల భూమిని నామమాత్రపు ధరకు ఇచ్చేందుకు నిర్ణయించారు.

### గిరిజన రైతులకు 100 శాతం సబ్సిడీ

దాత్రి ఆభా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్‌లో భాగంగా 8 గిరిజన జిల్లాల్లోని అటవీ హక్కు పత్రాలు (ఎఫ్ఆర్ఏ) ఉన్న రైతులకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. 'పర్ డ్రాప్ మోర్ క్రాప్' పథకం కింద డ్రిప్ ఇరిగేషన్‌పై 100 శాతం, స్ప్రింక్లర్లపై 90 శాతం సబ్సిడీని శాచురేషన్ పద్ధతిలో అందించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కొండ ప్రాంతాల్లో సాగు చేసే గిరిజనులకు నీటి వనరుల సమస్యను అధిగమించి, అధిక దిగుబడులు సాధించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను 54 శాతానికి పెంచుకోవడం వల్లే ఇది సాధ్యమైందని మంత్రి వివరించారు.

### నీటి కాలుష్య నివారణ చట్టానికి ఆమోదం

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'నీటి కాలుష్య నివారణ, నియంత్రణ సవరణ చట్టం-2024'ను రాష్ట్రంలోనూ అమలు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ కొత్త చట్టం ప్రకారం, చిన్న చిన్న ఉల్లంఘనలకు విధించే జైలు శిక్షలను తొలగించి, వాటి స్థానంలో జరిమానాలు మాత్రమే విధిస్తారు. ఈ చట్టాన్ని ఆమోదించడం ద్వారా రాష్ట్రంలోని కాలుష్య నగరాలకు 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం' కింద కేంద్రం నుంచి నిధులు పొందేందుకు, పరిశ్రమలపై ఫీజుల భారం తగ్గించుకునేందుకు వీలు



కలుగుతుంది.

### ఉద్యోగినుల కోసం 'సఖీ నివాస్' హాస్టళ్లు

మిషన్ శక్తి పథకం కింద రాష్ట్రంలో ఉద్యోగాలు చేసే మహిళల కోసం 'సఖీ నివాస్' పేరుతో 30 వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. సురక్షితమైన వసతితో పాటు, చిన్న పిల్లలున్న తల్లుల సౌకర్యార్థం ఈ హాస్టళ్లలో క్రెష్ (శిశు సంరక్షణ కేంద్రం) సదుపాయాన్ని కూడా కల్పిస్తారు. ఉద్యోగినులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో హాస్టల్ నిర్వహణకు 8 మంది సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తారు.

### వ్యాపారులకు జీఎస్టీ ట్రైబ్యునల్స్

జీఎస్టీ సంబంధిత వివాదాల పరిష్కారాన్ని సులభతరం చేసేందుకు, వ్యాపారులకు సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం అన్ని అప్పీళ్లను విజయవాడలోనే విచారిస్తుండటంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీన్ని నివారించేందుకు విశాఖపట్నం, తిరుపతి, విజయవాడలలో మూడు అప్పిలేట్ ట్రైబ్యునల్ కార్యాలయాలను నోటిఫై చేసేందుకు కేబినెట్ ఆమోదించింది. దీనివల్ల కేసులు త్వరగా పరిష్కారమై రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం కూడా సకాలంలో అందుతుంది.

### జల జీవన్ మిషన్‌కు భారీగా నిధులు

ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన జల జీవన్ మిషన్ (జేజేఎమ్) పథకం గడువు ముగిసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ చొరవతో కేంద్రం దానిని 2028 వరకు పొడిగించింది. ఈ నేపథ్యంలో, వివిధ పథకాల కింద నిధులు సమకూర్చుకుని రూ.9,355 కోట్ల విలువైన ఏడు భారీ ప్రాజెక్టులకు మంత్రివర్గం పరిపాలన ఆమోదం తెలిపింది. అలాగే, తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న 3000 నివాస ప్రాంతాలకు రూ.1,814.71 కోట్లతో తాగునీటి పనులు చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 76 మండలాల్లోని 65 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

### కొత్తగా కేంద్రీయ విద్యాలయాలు

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఊతమిస్తూ మూడు కొత్త కేంద్రీయ విద్యాలయాల (కేవీ) ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రాఘవాపురంలో 5 ఎకరాలు, ఏలూరు జిల్లా నూజివీడులో 7 ఎకరాలు, శ్రీకాకుళం జిల్లా పలాస మండలం పురుషోత్తపురంలో 5 ఎకరాల చొప్పున భూమిని కేంద్రీయ విద్యాలయ సంఘటన్‌కు కేటాయించారు. బదిలీలపై వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలతో పాటు స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం దీని ముఖ్య ఉద్దేశం.

### పోలవరం పనుల వేగవంతానికి ఆమోదం

రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పనులను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కాంట్రాక్ట్ గడువు జూన్ 2027 వరకు ఉన్నప్పటికీ, పనులను త్వరగా పూర్తి చేసే లక్ష్యంతో మూడో గ్యాంట్రీ క్రేన్‌ను ఏర్పాటు చేసేందుకు అంగీకరించింది. ప్రాజెక్టులో లైనింగ్ పనులతో పాటు, సుదీర్ఘకాలం పనులు నిలిచిపోవడం వల్ల దెబ్బతిన్న రాతి పొరల వద్ద భద్రతా చర్యలు చేపట్టనున్నారు. ఈ అదనపు పనుల కోసం ప్యాకేజీ-63ఏ కు రూ.23.47 కోట్లు, ప్యాకేజీ-64ఏ కు రూ.24.51 కోట్ల అదనపు వ్యయానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి వివరించారు.

# అమరావతిలో బిట్స్ పిలాని ఏఐ క్యాంపస్..

**మొదటిపేజీ తరువాయి**

మంత్రి లోకేశ్ నివాసంలో ఆయనతో బిట్స్ పిలానీ ప్రతినిధులు సమావేశమయ్యారు. బిట్స్ పిలానీ నిర్మాణ ప్లాన్లను మంత్రి నారా లోకేశ్ పరిశీలించారు. బిట్స్ పిలానీ ప్రతినిధులు లోకేశ్‌ను కలిసి ప్లాన్లు చూపించారు. క్యాంపస్‌లో ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ కోర్సులు ఉంటాయని ప్రతినిధులు వివరించారు. రెండు దశల్లో 7 వేల మందికి అవకాశం కల్పించేలా నిర్మాణాలు ఉంటాయన్నారు. క్యాంపస్‌పై ఐదేళ్లలో రూ.1000 కోట్లు పెట్టుబడి పెడతామని ప్రతినిధులు మంత్రికి తెలిపారు. 'నెక్స్ట్ జెన్ టెక్నాలజీలతో క్యాంపస్ నిర్మిస్తున్నాం. గ్రీన్ బిల్డింగ్, రెన్యువబుల్ ఎనర్జీ విధానాలు పాటిస్తున్నాం. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అమరావతి బిట్స్.. దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్ కానుంది. వ్యవసాయం, వాతావరణం, ఆరోగ్యం సంరక్షణ కోర్సులు ఉంటాయి' అని బిట్స్ ప్రతినిధులు లోకేశ్‌కు వివరించారు. సాధ్యమైనంత త్వరగా క్యాంపస్ ప్రారంభించేలా చూడాలని లోకేశ్ సూచించారు. ఈ సందర్భంగా బిట్స్ చేపట్టిన నిర్మాణ ప్లాన్లను లోకేశ్ పరిశీలించి.. సంతృప్తి వ్యక్తం చేశారు. సాధ్యమైనంత త్వరగా అమరావతి క్యాంపస్ ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని వారిని మంత్రి లోకేశ్ కోరారు. బిట్స్ పిలానీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ తదితర కోర్సులు అమరావతి

క్యాంపస్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రెండు దశల్లో 7 వేల మంది విద్యార్థులకు అవకాశం కల్పించేలా అమరావతి బిట్స్ పిలాని నిర్మాణాలను చేపడుతున్నామని చెప్పారు. ఈ క్యాంపస్‌పై వచ్చే ఐదేళ్లలో రూ. 1000 కోట్ల పెట్టుబడి పెడతామని వారు ఈ సందర్భంగా వివరించారు. అలాగే సీఎం చంద్రబాబునాయుడు దార్శనికతకు అనుగుణంగా నెక్స్ట్ జెన్ టెక్నాలజీలతో ఈ క్యాంపస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఈ నిర్మాణంలో గ్రీన్ బిల్డింగ్, రెన్యువబుల్ ఎనర్జీ వంటి పర్యావరణహిత విధానాలను పాటిస్తున్నామని తెలిపారు. బిట్స్ ప్రతినిధులు సిద్దార్థ బెనర్జీ, ఎన్. చెన్నవీర్, బీఎస్ సహాని తదితరులు మంత్రి లోకేశ్‌ను కలిసిన వారిలో ఉన్నారు. అనంతరం మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణతో బిట్స్ పిలానీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అమరావతి క్యాంపస్‌లో నిర్మించే భవనాల డిజైన్లను మంత్రి నారాయణకు వారు వివరించారు. రెండున్నరేళ్లలో మొదటి దశ అడ్మిషన్లకు సిద్ధం చేస్తామని ఈ సందర్భంగా మంత్రికి బిట్స్ ప్రతినిధులు తెలిపారు. మందడం, వెంకటపాలెం మధ్య సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన 70 ఎకరాల్లో బిట్స్ క్యాంపస్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. మూడు దశల్లో ంఎ? క్యాంపస్‌గా బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థ నిర్మాణం చేపట్టింది.

# రైతుల కోసం అనేక కార్యక్రమాలు

## పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణాకు తరలింపు

## అన్నదాత సుఖీభవ కింద రైతు ఖాతాలో ఏటా 20వేలు జమ

## సూరంపల్లిలో అన్నదాత సుఖీభవను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**అమరావతి, మార్చి 13 రిపబ్లిక్ న్యూస్**

రాష్ట్రంలోని రైతులను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఒక్కో రైతుకు రూ. 6 వేలు ఇస్తున్నామన్నారు. రైతు ఖాతాలో ఏటా రూ.20 వేలు జమ చేస్తున్నామని తెలిపారు. కేంద్రం రూ. 6 వేలు ఇస్తే.. మేం రూ.14 వేలు ఇస్తున్నామని చెప్పారు. శుక్రవారం కృష్ణాజిల్లా గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలోని సూరంపల్లిలో అన్నదాత సుఖీభవ, పీఎం సుఖీభవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని.. రైతుల ఖాతాల్లోకి ఈ పథకానికి సంబంధించిన నిధులు విడుదల చేశారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రైతులు సైతం టెక్నాలజీ అందిపుచ్చుకుంటున్నారన్నారు. రైతుల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పంటలకు సమయానికి సాగునీరు ఇస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణా జలాలతో కలిపామని సీఎం చంద్రబాబు వివరించారు. ప్రధాని మోదీ అసోంలో ఉండి దేశంలోని రైతులందరి ఖాతాల్లో నగదు వేశారని.. ఇది టెక్నాలజీకి ఉండే మహిమ అని వివరించారు. అదే సమయంలో కేంద్రం ఇవ్వాల్సిన నగదు అక్కడ విడుదల చేస్తే.. మనం ఇక్కడ విడుదల చేశామని సీఎం చెప్పారు. అవన్నీ మీ ఖాతాల్లో ఇప్పుడు పరిశీలించుకునే పరిస్థితికి వచ్చిందంటే.. టెక్నాలజీ ఏ విధంగా పని చేస్తుందో మీరందరూ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు.



రోజు ఎన్నికల ముందు తాను, పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా తిరిగి మళ్ళీ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయడంతోపాటు రైతుల్ని పూర్తిగా ఆదుకుంటామని మాట ఇచ్చామని చెప్పారు. అందుకే సూపర్ సిక్స్ పథకాలతోపాటు ఇంకొన్ని సంక్షేమ

కార్యక్రమాలు హామీ ఇచ్చామని పేర్కొన్నారు. ఆ తర్వాత బీజేపీ కూడా కలిసి ఎన్డీఏ కూటమిగా ఏర్పాటయ్యామని సీఎం చంద్రబాబు వివరించారు. గడిచిన ప్రభుత్వం ఏ విధంగా దగా చేసిందనే విషయాలు కూడా మనం ఎప్పటికప్పుడు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ?ఈ రోజు మూడో విడతలో 46,85000 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 6 వేలు డిపాజిట్ చేస్తున్నామని తెలిపారు. అటు కేంద్రం కానీ.. ఇటు రాష్ట్రం కానీ కలిపి మొత్తం రూ. 20 వేల అందిస్తున్నామన్నారు. ఈ విషయం రైతులందరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు. తాను రైతు బిడ్డనని.. మధ్యతరగతి కుటుంబంలో జన్మించి ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. రైతు కుటుంబాలు ఇబ్బందుల్లో ఉండ కూదనే తన ఆలోచన, తపన అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యవసాయానికి ప్రత్యేక బ్జడెట్ పెట్టించామని చెప్పారు. కృష్ణాజిల్లాలో నీళ్లు ఆలస్యంగా రావడం వల్ల తుఫాన్‌తో రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు ఇవ్వడం ద్వారా పంటలను కాపాడామన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల సుడిగుండంలో ఉందన్నారు. ఏపీ ఇమేజ్ దెబ్బ తిందని.. పెట్టుబడులు పెట్టే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు కూడా నిలిచిపోయేలా చేశారన్నారు. ఇరవై నెలల్లో ఒక్కో సమస్యను పరిష్కారం చేసుకుంటూ వస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఇన్ని సమస్యలు ఉన్నా.. మీకు న్యాయం చేసిన ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వమని ధైర్యంగా చెబుతున్నానన్నారు. 47లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు వేశామని పేర్కొన్నారు. ÷-రకృతి విపత్తుల సమయంలో ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చామని.. రూ. 300 కోట్లు నష్ట పరిహారం, రూ.500 కోట్ల ధరల స్థిరీకరణకు కేటాయించామని గణాంకాలతో సహా సీఎం చంద్రబాబు వివరించారు. పక్కనే ఉన్న తమిళనాడు కానీ.. కర్ణాటక కానీ రైతులకు ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. కానీ ఏపీలో రైతుకు గిట్టుబాటు ధర ఇచ్చిన ఏకైక ప్రభుత్వం.. ఎన్డీఏ ప్రభుత్వమని స్పష్టం చేశారు. పొగాకు, ఉల్లి రైతులను ఆదుకునేలా ఆర్థిక సాయం అందించామని చెప్పారు. మోటా, కోకో పంటలు దెబ్బ తింటే.. మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకున్నామన్నారు. నష్టపోయిన రైతాంగానికి రూ.1,338 కోట్లు అందచేశామని గుర్తు చేశారు. మేము విజన్ 2047 తయారు చేశాం.. ప్రధాని నేతృత్వంలో వికసిత్ భారత్, ఏపీ ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 కల సాకారం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మనకు స్వాతంత్య్రం వచ్చి 2047 నాటికి వందేళ్లు అవుతుందన్నారు. ఆ సమయానికి మన దేశం, మన రాష్ట్రం అన్ని విధాలా అగ్రస్థానంలో ఉండాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

# తిరుమల లడ్డూపై పిటిషన్ కొట్టివేత

**న్యూఢిల్లీ,మార్చి 13 రిపబ్లిక్ న్యూస్** తిరుమల లడ్డూ వ్యవహారంలో దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ఈ వ్యవహారంపై కామెంట్లు చేయకుండా నిలువరించాలని మానూరు శ్రీనివాస్ పిటిషన్ వేశారు. ఈ కామెంట్లపై సీబీఐ ఎలాంటి దర్యాప్తు జరపలేదని పేర్కొన్నారు. అయితే.. దర్యాప్తు పెండింగ్‌లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోలేమని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేస్తూ పిటిషన్ కొట్టివేసింది. అన్ని అంశాలు పరిశీలించాకే సీబీఐతో సిట్ వేయించామని పేర్కొంది. ఏదైనా ఉంటే సీబీఐ ముందే చెప్పుకోవాలని సూచించింది.

# ఏపీలో రూ.47 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత

**అమరావతి, మార్చి 13 రిపబ్లిక్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ మాదకద్రవ్యాల తయారీపై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) భారీ కొరడా ఝుళిపించింది. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి పారిశ్రామిక వాడలో ఎన్‌డీపీఎస్ చట్టం-1985 పరిధిలోకి వచ్చే సైకోట్రోపిక్ పదార్థమైన అల్ప్రజోలంను రహస్యంగా తయారు చేస్తున్న ఓ ఫ్యాక్టరీ గుట్టు రట్టు చేసింది. 'ఆపరేషన్ వైట్ హ్యామర్' అనే కోడ్‌నేమ్‌తో మార్చి 11, 12 తేదీల్లో నిర్వహించిన ఈ మెరుపు దాడుల్లో సుమారు రూ.47 కోట్ల విలువైన 237 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుని, ఇద్దరు కీలక నిందితులను అరెస్ట్ చేసింది.

పక్కా ఇంటెలిజెన్స్ సమాచారంతో డీఆర్ఐ అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. రసాయనాల తయారీ యూనిట్ ముసుగులో పూర్తిస్థాయి పారిశ్రామిక వసతులతో అల్ప్రజోలం తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఫ్యాక్టరీ ప్రాంగణంలో జరిపిన సోదాల్లో రూ.47 కోట్ల విలువైన 237 కిలోల అల్ప్రజోలంతో పాటు, 800 కిలోలకు పైగా కీలక ముడి పదార్థాలు, 2,860 లీటర్ల వివిధ రసాయనాలు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు రియాక్టర్లు, డ్రైయర్లు, సెంట్రిఫ్యూజ్ వంటి భారీ పారిశ్రామిక పరికరాలను సీజ్ చేసినట్లు డీఆర్ఐ ఓ ప్రకటనలో తెలిపింది. ఇది వ్యవస్థీకృతంగా, పెద్ద ఎత్తున జరుగుతున్న అక్రమ తయారీ కేంద్రమని అధికారులు నిర్ధారించారు.ప్రాథమిక విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. రసాయన, ఫార్మా రంగంలో 20 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఓ కెమిస్ట్ ఈ అక్రమ దందాకు సూత్రధారిగా వ్యవహరించినట్లు తేలింది. అతడికి మరో వ్యక్తి సహకరిస్తూ హైదరాబాద్‌లో ముడి పదార్థాల సేకరణ, తయారైన డ్రగ్స్ పంపిణీ బాధ్యతలను చూసుకునేవాడు. వీరిద్దరూ అల్ప్రజోలం అక్రమ తయారీ కోసమే ఈ ఫ్యాక్టరీని అద్దెకు తీసుకున్నారని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ఈ ఇద్దరు సూత్రధారులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా డీఆర్ఐ తన నిఘాను పటిష్ఠం చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా ఎనిమిది రహస్య డ్రగ్ తయారీ కేంద్రాలను ఛేదించినట్లు అధికారులు తెలిపారు. మాదకద్రవ్యాల ముప్పు నుంచి సమాజాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని డీఆర్ఐ పునరుద్ఘాటించింది.

# కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్ పార్టీ బోడోలాండ్‌ను తప్పుడు హామీలతో దశాబ్దాలుగా వంచించిందని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే బోడోలాండ్ ప్రాంత ప్రజల కలలు సాకారమయ్యాయని అన్నారు. అటు కేంద్రంలో, ఇటు అస్సాంలో కాంగ్రెస్‌కు ప్రజలు ఉద్వాసన చెప్పి బీజేపీ-ఎన్డీయేకు అవకాశం ఇవ్వడంతో చిత్తశుద్ధితో తాము అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. కాంగ్రెస్ వివిధ గ్రూపుల మధ్య అసంతృప్తిని పెంచితే, శాంతి కోసం బీజేపీ పాటుపడిందని, బోడో పీస్ ఒప్పందంపై సంతకం చేసి అన్ని ప్రధాన సంస్థలు, గ్రూపులను ఏకతాటిపైకి తెచ్చిందని చెప్పారు. అస్సాంలో చొరబాటుదారులను కాంగ్రెస్ ప్రోత్సహించిందని, గిరిజనుల భూములను అక్రమంగా చొరబాటుదారులకు కట్టబెట్టిందని మోదీ విమర్శించారు. అయితే గిరిజనుల భూములు వారికే తిరిగి ఇప్పించేందుకు ముఖ్యమంత్రి శర్మ అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. దీనికి ముందు, అస్సాంలో రెండ్రోజుల పర్యటన కోసం గౌహతి వచ్చిన మోదీకి రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ, పలువురు రాష్ట్ర మంత్రులు, సీనియర్ అధికారులు సాదర స్వాగతం పలికారు.

# నేడు జనసేన ఆవిర్భావ దినోత్సవం

**మొదటిపేజీ తరువాయి**

నిర్వహించనున్నారు.తొలుత ఓనూరు జంక్షన్ వద్ద జనసేన జెండాను పవన్ కళ్యాణ్ ఆవిష్కరిస్తారు. అనంతరం 'పీఎం జన్ మన్' (ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్) పథకం కింద నిర్మించిన రోడ్లను ఆయన స్వయంగా పరిశీలిస్తారు. ఓనూరు జంక్షన్ నుంచి నందిగరువు వరకు నిర్మించిన 2.4 కి.మీ రహదారిని కాలి నడకన ప్రయాణిస్తూ పనుల నాణ్యతను తనిఖీ చేస్తారు. తర్వాత నిర్మాణం పూర్తయిన రహదారులను గిరిజనుల సమక్షంలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత నందిగరువు గ్రామ ప్రజలతో పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా భేటీ అవుతారు. వారి సమస్యలను అడిగి తెలుసుకునేందుకు 'మాటా-మంతి' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పర్యటన చివరలో గిరిజనులతో కలిసి పవన్ కళ్యాణ్ మధ్యాహ్న భోజనం చేస్తారు. అధ్యక్షుడి పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాల్లో జనసైనికులు సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే పార్టీ ప్రధాన లక్ష్యమని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# ఎపి హైకోర్టు జడ్జిగా జస్టిస్ లిసా గిల్ ప్రమాణం

**మొదటిపేజీ తరువాయి**

రెండో స్థానంలో కొనసాగుతారు. హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్నారు. ఆ వెంటనే జస్టిస్ లిసా గిల్ సీజేగా నియమితులు కానున్నారు. ఏపీ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా ఆమె చరిత్ర పుటలకెక్కనున్నారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్ జనరల్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు సీనియర్ న్యాయవాదులు తదితరులు హాజరయ్యారు. ఏపీ హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తుల నియామకానికి ఆమోదం ఉండగా.. ప్రస్తుతం 33 మంది ఉన్నారు. జస్టిస్ లిసా గిల్ రాకతో ఈ సంఖ్య 34కు పెరిగింది. ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఈ ఏడాది ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్నారు. ఆ తర్వాత ఆమె సీజేగా నియమితులు కానున్నారు. దీంతో ఏపీ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా రికార్డ్ సృష్టించనున్నారు.

# సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై అభిశంసన

**మొదటిపేజీ తరువాయి**

విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 'ఇండియా' బ్లాక్‌కి దూరంగా ఉంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సైతం తీర్మానం నోటీసుపై సంతకాలు చేసింది. పలువురు ఇండిపెండెంట్ ఎంపీలు కూడా ఇందులో ఉన్నారు. ఎన్నికల ప్రధాన కమిషనర్ ను తొలగించడానికి నోటీసు ఇవ్వడం భారత పార్లమెంటు చరిత్రలో ఇదే మొదటిసారి.10 పేజీల నోటీసులో జ్ఞానేశ్ కుమార్‌పై ప్రతిపక్షం అనేక ఆరోపణలు లేవనెత్తింది. ఆయన తన అధికారాలను పక్షపాతంగా, వివక్షతతో దుర్వినియోగం చేయడం, సర్ ప్రక్రియతో అనేక రాష్ట్రాల్లో అప్రజాస్వామిక రీతిలో విస్తృతంగా ఓట్లను రిగ్గింగ్ చేయడం, బీజేపీకి రాజకీయ లాభాలు సంపాదించడం, ప్రతిపక్షాలను, ప్రతిపక్ష నాయకులను అవమానించడం, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి పక్షపాత నిర్ణయాలు తీసుకుంటున్నారని, అనుచిత ప్రవర్తన రుజువైందని, ఎన్నికల అవకతవకలపై విచారణను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని, సామూహికంగా ఓటుహక్కును రద్దు చేశారని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. కొన్ని పార్టీలకు అనుకూలంగా పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తున్నారని కూడా నోటీసులో ఆరోపించాయి. తమ ఆరోపణలకు బలంచేకూర్చే పలు సుప్రీంకోర్టు తీర్పులను సైతం నోటీసులో ప్రస్తావించాయి. సర్ ప్రక్రియలో కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా సీఈసీ వ్యవహరిస్తున్నారని ఆరోపించాయి.రాజ్యాంగంలోని ఆర్టికల్ 324(5) ప్రకారం సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించడానికి అనుసరించిన పద్ధతిలోనే ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను పదవి నుంచి తొలగించాల్సి ఉంటుంది. ఇందుకు లోక్‌సభలో 100 మంది, రాజ్యసభలో 50 మంది సంతకాలు అవసరం. హాజరైన సభ్యులలో మూడింట రెండు వంతుల మెజారిటీ ఉంటే తదుపరి చర్యలు తీసుకుంటారు. రెండు సభలు నోటీసును అంగీకరిస్తే, లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మెన్ సంయుక్తంగా ఒక కమిటీని ఏర్పాటు చేస్తారు. ముగ్గురు సభ్యులతో విచారణ కమిటీ ఈ ఆరోపణలను పరిశీలిస్తుంది. ఈ కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఏదైనా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రముఖ న్యాయ నిపుణుడు ఉండాలి.నిందితుడు కమిటీ ముందు తన వైఖరిని వివరించవచ్చు. విచారణ కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోవచ్చు. ఆరోపణలు నిజమని తేలితే తీర్మానంపై ఓటింగ్ నిర్వహిస్తారు. ఉభయ సభల్లోనూ హాజరైన ఎంపీల్లో మూడింట రెండు వంతుల మెజారిటీ లభిస్తే తీర్మానం నెగ్గుతుంది. అయితే, రాజ్యాంగ పదవులు నిర్వహిస్తున్న వారు మోడీ ప్రభుత్వానికి బానిసలుగా మారుతున్నారనే వాస్తవాన్ని ప్రతిపక్షం ఒక పెద్ద సమస్యగా మార్చడానికి ప్రయత్నిస్తోంది. అంతకుముందు, ప్రతిపక్షం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కూడా ప్రతిపాదించిన విషయం విదితమే.

ప్రజా రిపబ్లిక్ — ప్రతి అక్షరం ప్రజల కోసం — RNI No.:2023/87888
శనివారం 14 మార్చి 2026

# టెలికాం జాతీయ సెమినారులో డాక్టర్ బత్తుల సంజీవరాయుడు




**పామలపాడు ; మార్చి 13 రిపబ్లిక్ న్యూస్ :** టెలికాం జాతీయ సెమినార్ను టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) భువనేశ్వర్ లో నిర్వహించింది . ఈ సందర్భంగా ట్రాయ్ కాగ్ మెంబర్ డాక్టర్ బత్తుల సంజీవ రాయుడు మాట్లాడుతూ టెలికామ్ నియంత్రణ ప్రాధికార సంస్థ ట్రాయ్ ప్రధాన బాధ్యతల్లో సెల్ వినియోగదారుల ప్రయోజనాలను సంరక్షించడం ఒకటి అన్నారు. మెరుగైన టెలికామ్ సేవలు అందించడం కోసం సెల్ కంపెనీలు అయిన జియో, ఎయిర్టెల్ , బిఎస్ఎన్ఎల్ , వోడాఫోన్ మొదలగు కంపెనీల సేవలపై నిబంధనలు , ఆదేశాలు , పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఉత్తర్వులను జారీ చేస్తుందని పేర్కొన్నారు. టెలికామ్ రంగంలో అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ద్వారా 110 కోట్ల మంది వినియోగదారులు మనదేశంలో మెరుగైన సేవలు ట్రాయ్ ద్వారా పొందుతున్నారన్నారు. వివిధ టెలికామ్ సేవలు మరియు కేబుల్ టీవీ సేవలు నాణ్యతా ప్రమాణాలను సమర్థవంతంగా రూపొందించి వాటిని పటిష్ఠంగా అమలు చేయటానికి కేంద్ర ప్రభుత్వం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రాయ్ అనే స్వతంత్ర నియంత్రణ సంస్థను రూపకల్పన చేసి అమలులోకి తెచ్చిందని చెప్పారు. అంతేకాక ట్రాయ్ నిబంధనల ప్రకారము, టారిఫ్ సిస్టం , వ్యాపార ప్రకటనల నిశిద్ధం , సేవల నాణ్యత ప్రమాణాలు , మొబైల్ నంబర్ పోర్టబుల్టి , సౌకర్యం విలువతో కూడిన సేవలు, రక్షణ , వినియోగదారుల హక్కులు మరియు మొబైల్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ ఆవిర్భావ ఆశయం అన్నారు. ప్రస్తుత టారీఫ్ ఇతర కంపెనీల కంటే తక్కువగా బిఎస్ఎన్ఎల్ ఉండడమే కాక బిఎస్ఎన్ఎల్ లో కూడా 4 జీ సేవలు రావడం ద్వారా వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ వైపు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.నవీన్ కుమార్ చీఫ్ అడ్వైజర్, సురేష్ రెడ్డి జాయింట్ అడ్వైజర్, శ్రీనివాసరావు డైరెక్టర్, బిక్షం ఎస్ ఆర్ ఓ, తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ , ఒరిస్సా , ఛత్తీస్గఢ్, వివిధ రాష్ట్రాల నుండి పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ల కొరతపై సిపిఎం ఆందోళన

## నగర కార్యదర్శి రామిరెడ్డి

**అనంతపురం సంక్షేమం,మార్చి13,( రిపబ్లిక్ న్యూస్ ):** గ్యాస్ సిలిండర్ల కొరత ప్రభుత్వ వైఫల్యమేనని సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి విమర్శించారు. శుక్రవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఆనంద్ గ్యాస్ ఏజెన్సీ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించకపోతే గ్యాస్ గోడౌన్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ముత్తుజ అధ్యక్షత వహించారు.

**అధికారుల నిర్లక్ష్యం .. అధిక ధరలకు విక్రయం**

ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇంధన భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం అమెరికాతో రాజీ పడిందని ఆరోపించారు. దాని ఫలితంగా దేశంలో గ్యాస్ సరఫరాలో సమస్యలు తలెత్తి ప్రజలు సిలిండర్ల కోసం క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

అనంతపురంలోని గ్యాస్ ఏజెన్సీలలో ఆన్లైన్ బుకింగ్ పనిచేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఏజెన్సీలకు వెళ్లితే ఆన్లైన్‌లో బుక్ చేసుకోవాలని చెబుతున్నారని, ఇలా ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫుట్‌బాల్‌లా ఆడుకుంటున్నాయని విమర్శించారు.




ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెక్నాలజీ గురించి గొప్పలు చెబుతున్నప్పటికీ, ఐఓసీ సర్వర్ వారం రోజులుగా పనిచేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి ఉదాహరణ అని అన్నారు. ఉగాది, రంజాన్ పండుగల సమయంలో గ్యాస్ వినియోగం పెరుగుతుందని, ఈ సమయంలో గ్యాస్ కొరత ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కొన్ని ప్రాంతాల్లో ఒక సిలిండర్‌ను రూ.2000 నుంచి రూ.2500 వరకు బ్లాక్‌లో విక్రయిస్తున్నారని ఆరోపించారు. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన సివిల్ సప్లై అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని బుక్ చేసిన వినియోగదారులకు వెంటనే గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రెండు రోజులలో సమస్య పరిష్కారం కాకపోతే గ్యాస్ గోడౌన్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు ఇర్ఫాన్, వలీ, గోపాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గిరి, ఐద్వా నగర అధ్యక్షురాలు శంషాద్, పద్మావతి, సరోజా, కళావతి, ఫాతిమా, సిపిఎం శాఖ కార్యదర్శులు ఇస్మాయిల్, ఫక్రు, శంకర, ఇస్రాయిల్, నవీన్, రాజు, వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.


# రైతన్నకు పెట్టుబడి సాయం - వేలాది రైతులకు లబ్ధి

## రైతుల ఖాతాల్లో రూ.26.10 కోట్లు జమ

**శ్రీ సత్యసాయి జిల్లా / బుక్కపట్నం, మార్చి 13 (రిపబ్లిక్ న్యూస్):** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి రూ.20 వేల పంట పెట్టుబడి సాయం అందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు.శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండల కేంద్రంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మూడవ విడత కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జెసి మంత్రి మౌర్య భరద్వాజ్,ఆర్డిఓ సువర్ణ, జిల్లా వ్యవసాయాధికారి కృష్ణయ్య, మార్కెట్ యాడ్ చైర్మన్ పూల శివప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

**వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పునాది**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టపర్తి




నియోజకవర్గంలోని 44,348 మంది రైతుల ఖాతాల్లో రూ.26.10 కోట్లు జమ చేసినట్లు ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు పంట పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే మూడు విడతలుగా 46 లక్షలకుపైగా రైతులకు రూ.6,600 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. అలాగే శ్రీ సత్యసాయి జిల్లాలో 2,65,040 మంది రైతులకు రూ.155.26 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పునాది అని పేర్కొన్న ఎమ్మెల్యే, రైతన్న శ్రమ అమూల్యమని అన్నారు. రైతుల ఆదాయం పెంచి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతికతలను అందుబాటులోకి తీసుకొస్తోందని చెప్పారు. ముఖ్యంగా డ్రోన్ల ద్వారా మందుల పిచికారీ, డ్రిప్ స్ప్రింక్లర్ పద్ధతులు వంటి ఆధునిక విధానాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు.రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని ఆమె అన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో సువర్ణ, జిల్లా వ్యవసాయాధికారి కృష్ణయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పశుసంవర్ధక శాఖ అధికారుల ఆధ్వర్యంలో జానపద చెక్కభజన గురువు బొప్పా ఈశ్వర్ గౌడ్ కు సన్మానం



**నంద్యాల, మార్చి 13, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా రుద్రవరం ఏవి హెచ్ పరిధిలో పశుసంవర్ధక శాఖ ఉన్నత స్థాయి అధికారులు లలిత కళాభిరామ పింఛము అవార్డు గ్రహీత జానపద చెక్కభజన గురువు ఈశ్వర్ గౌడ్ కు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి.డి డాక్టర్ రమణయ్య మాట్లాడుతూ రుద్రవరం ఏవి హెచ్ పరిధిలో పశుసంవర్ధక శాఖ లో పని చేస్తూ చెక్క భజన గ్రామీణ ప్రాంత ఇష్టమైన చెక్కభజనను కొనసాగిస్తూ లలిత కళాభిరామ పింఛన్ అవార్డు గ్రహీత అలాగే మదర్ తెరిసా నేషనల్ సర్వీస్ అవార్డు గ్రహీత జానపద కళా రంగాలలో మరి మీ సేవలు అందిస్తూ కొనసాగాలని తెలిపారు. డి.ఎల్.డి డాక్టర్ రాజశేఖర్, ఏ.డి.డాక్టర్ ప్రతాప్ ఆళ్లగడ్డ ఏ.డి డాక్టర్లు పేరాస్ట్ ఆఫ్ ఏ హెచ్ ఎల్ జిఎంలో ఓఎస్ లో చెక్క భజన గురువు బొప్పా ఈశ్వర్ గౌడ్ ను ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రుద్రవరం ఏవి హెచ్ పరిధిలో పశుసంవర్ధక శాఖ ఉన్న అధికారుల సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో గుంతల పూడ్చివేత పనులకు వేగం

**రూ.87 లక్షలతో 487 గుంతల పూడ్చివేత డ్రైనేజీ కాలువలు, తాగునీటి పైపులపై కమిషనర్ పి. విశ్వనాథ్ పరిశీలన**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 13)** నగరంలో రహదారులపై ఏర్పడిన గుంతలను వేగంగా పూడ్చివేసి ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన కృష్ణనగర్ ఐటీసీ, గుత్తి పెట్రోల్ బంక్ ప్రాంతాల్లో జరుగుతున్న గుంతల పూడ్చివేత పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతలను గుర్తించి తక్షణమే పూడ్చివేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నగర పరిధిలో రూ.87 లక్షల వ్యయంతో మొత్తం 487 గుంతలను పూడ్చివేత పనులు చేపట్టినట్లు తెలిపారు. రహదారుల మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

అదేవిధంగా వీకర్ సెక్షన్ కాలనీలోని డ్రైనేజీ కాలువల్లో ఉన్న తాగునీటి పైపులైన్లను కమిషనర్ పరిశీలించారు. పాత పైపుల స్థానంలో కొత్త తాగునీటి పైపులను త్వరితగతిన ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ట్యాప్ పైపులు ఉన్న ప్రాంతాల్లో అవసరమైన సామాగ్రిని యజమానుల నుంచి తీసుకుని మార్పులు చేపట్టాలని సూచించారు.


నగరంలో అతిసారం వంటి వ్యాధులు ప్రబలకుండా అధికారులు చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని కమిషనర్ పి. విశ్వనాథ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, గిరిరాజ్, ఏఈ




ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నదులు, కాలువల్లో గుర్రపు డెక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**డ్రోన్‌లతో హైపో ద్రావణం పిచికారీకి చర్యలు - నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశాలు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 13)** కర్నూలు నగర పరిధిలోని నదులు, కాలువల్లో గుర్రపు డెక్కల వ్యాప్తిని అరికట్టేందుకు నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ శుక్రవారం నగష్వేర ఆలయం సమీపంలోని తుంగభద్ర నది పరిసరాలు, కేవీఆర్ కళాశాల సమీపంలోని కే.సీ కెనాల్ ప్రాంతాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగభద్ర నది, హంద్రీ నది, కే.సీ కెనాల్ ప్రాంతాల్లో గుర్రపు డెక్కల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో డ్రోన్ సాయంతో హైపో ద్రావణాన్ని పిచికారీ చేసి దోమల పెరుగుదలను అరికట్టనున్నట్లు చెప్పారు.నీటి ప్రవాహాన్ని అడ్డుకునే చెత్త చెదారాన్ని తిప్పల ద్వారా తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు ఇబ్బంది కలగకుండా గుర్రపు డెక్కల నివారణ చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, డీఈ శ్రీనివాసన్, సిబ్బంది వెంకటేశ్వర్లు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.o

# తెలుగు సాహిత్యానికి మహోన్నత సేవలు చేసిన తొలి కవయిత్రి మొల్లమాంబ

**కలెక్టరేట్‌లో మొల్లమాంబ జయంతి వేడుకలు - మహిళల విద్యాభివృద్ధికి కుటుంబ మద్దతు అవసరం : జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 13)** సంస్కృతంలో రచించబడిన రామాయణాన్ని తెలుగు భాషలో సరళంగా అనువదించిన తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ అని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. శుక్రవారం కర్నూలు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మొల్లమాంబ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, వాల్మీకి మహర్షి రచించిన సంస్కృత రామాయణాన్ని అందరికీ సులభంగా అర్థమయ్యేలా తెలుగులో రచించిన గొప్ప కవయిత్రి మొల్లమాంబను స్మరించుకోవడం ఆనందదాయకమని అన్నారు. 1414 సంవత్సరంలో జన్మించిన మొల్లమాంబ ఆ కాలంలోనే సంస్కృత భాషను అభ్యసించి, దానిని తెలుగులోకి అనువదించడం గొప్ప విషయమన్నారు. ధర్మం, భక్తి, నీతి వంటి విలువలను తన రచనల ద్వారా ప్రజలకు అందించారని పేర్కొన్నారు. కేవలం కవయిత్రిగానే కాకుండా ఆ కాలంలోని సామాజిక సమస్యలపై కూడా ఆమె రచనలు చేశారని తెలిపారు.



మహిళలు మరియు పురుషులకు రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగ రంగాలలో సమాన హక్కులు ఉండాలని ఆయన అన్నారు. గతంతో పోలిస్తే మహిళల విద్యలో కొంత పురోగతి సాధించినప్పటికీ ఇంకా చాలా దూరం వెళ్లాల్సి ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలో మహిళా అక్షరాస్యత రేటు గతంలో 35 నుండి 36 శాతం మాత్రమే ఉండేదని, అయితే ప్రాథమిక స్థాయిలో అబ్బాయిలుఅమ్మాయిలు సంఖ్య దాదాపు సమానంగా ఉన్నప్పటికీ, పదవ తరగతికి చేరుకునే సరికి అమ్మాయిల సంఖ్య తగ్గిపోతుందని చెప్పారు. కుటుంబ సభ్యులు అమ్మాయిలకు విద్యలో ప్రోత్సాహం మరియు స్వేచ్ఛ



కల్పిస్తే భవిష్యత్తులో వారు గొప్ప స్థానాలను అధిరోహిస్తారని సూచించారు.మొల్లమాంబ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్‌పై పరిశీలించి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్, ఉప్పరి కార్పొరేషన్ డైరెక్టర్ రామ గిడ్డయ్య, కుమ్మర/శాలివాహన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు పుల్లయ్య, జిల్లా అధ్యక్షుడు నాగన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి వెంకటేశ్వర్లు, సంఘం నాయకులు మరియు ఇతర కుల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.


# మాజీ మంత్రి బుగ్గన పై తప్పుడు ఆరోపణలు చేయడం తగదు

**బేతంచెర్ల ప్రతినిధి, మార్చి 13,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూమాజీ మంత్రి బుగ్గన పై అధికార పార్టీ వాళ్లు,మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి పై చేయని తప్పుకు పదేపదేభూ కబ్జా చేసారంటూ అసత్య ఆరోపణలు చేయడం మంచిది కాదని వారు ఉన్నారు, తిమ్మిని బమ్మి బమ్మిని తిమ్మి చేయాలని చూడటం హాస్యస్పదమైన విషయం.ఇప్పటికయినా అధికారపార్టీ వాళ్లు ఇలాంటి అసత్య ఆరోపణలు మానుకోకపోతే ఈ రాష్ట్ర ప్రజల చేతుల్లో మీరు తీవ్ర స్థాయిలో భంగపడటం తథ్యం. అని తెలిపారు, భూ కబ్జా చేసి ఉంటే అధికారం మీదే ఉంది కదా మరి నిరూపించండి అంతేకానీ పదేపదే భూకబ్జా అని ఆరోపణలు చేయడం మంచిది కాదని వారు అన్నారు



# కర్నూలులో ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

## బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహణ  మొల్ల సాహిత్య సేవలు నేటి తరానికి స్ఫూర్తి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 13)**
కర్నూలు జిల్లా భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో, జిల్లా కుమ్మర సంక్షేమ సంఘం సహకారంతో తొలి తెలుగు మహిళా కవయిత్రి అతుకూరి మొల్ల జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని శరీన్ నగర్‌లోని శాలివాహన నిర్మాణ కళ్యాణ మండప ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఉల్చాల లక్ష్మణ్ నాయుడు మాట్లాడుతూ తెలుగు సాహిత్య చరిత్రలో మొల్ల తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మహోన్నత కవయిత్రి అని కొనియాడారు. ముఖ్యంగా ఆమె రచించిన మొల్ల రామాయణం ద్వారా తెలుగు సాహితీ ప్రపంచంలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. మొల్ల పట్టుదల, సాహిత్య ప్రతిభ నేటి మహిళలకు మరియు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జోనల్ ఇంచార్జి బంగారప్ప, జిల్లా ఇంచార్జి అశోక్, జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షులు నాగన్నతో పాటు జిల్లా ఓబీసీ మోర్చా కార్యకర్తలు, జిల్లా కుమ్మరి సంఘం నాయకులు, సభ్యులు మరియు శాలివాహన కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కవయిత్రి మొల్ల జయంతిని అధికారికంగా, ఉత్సాహభరితంగా జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# మహిళా సాహిత్యానికి మార్గదర్శి మొల్ల

## మొల్ల జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎస్వీ విజయ మనోహరి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 13)**
తొలి తెలుగు మహిళా కవయిత్రిగా ఖ్యాతి పొందిన మొల్ల జయంతి సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి ఎస్వీ విజయ మనోహరి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు సాహిత్య చరిత్రలో మొల్ల కృషి అపారమని తెలిపారు. మహిళలు సాహిత్య రంగంలో కూడా తమ ప్రతిభను చాటగలరని ఎంతో కాలం క్రితమే మొల్ల నిరూపించారని అన్నారు. ఆమె రచించిన మొల్ల రామాయణం తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానం సంపాదించిందని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి మొల్ల జీవితం ప్రేరణగా నిలుస్తుందని, వారి సాహిత్య వారసత్వాన్ని ప్రతి తరం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఎస్వీ విజయ మనోహరి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా విభాగం సభ్యులు మరియు అభిమానులు మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీసీ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర నాయుడు, టౌన్ ప్రెసిడెంట్ బబ్లూ, కార్పొరేటర్ మునియమ్మ, మంగమ్మ, కమల, గద్దరా శేఖర్, మల్లి, కంటు, గ్యాస్ సీను, భాష, రాము, శ్రవణ్, పూర్ణ, భరత, నాగరాజు, కన్నా తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో

# గృహ హింస అవగాహన సదస్సు



**కర్నూలు ప్రతినిధి, మార్చి 13,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



భాధితులు మానసికంగా ధృదంగా ఉండాలని మరియు గృహ హింస మత్తు గురించి శుక్రవారం జాతీయ మహిళా 20 రోజుల వారోత్సవాలు వన్ స్టాప్ సెంటర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. విజయ ఆదేశాల మేరకు పట్టణనిరాశ్రయుల వసతి గృహంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా వన్ స్టాప్ సెంటర్ కేసు వర్కర్ విజయ కుమారి , కోనేరు సంస్థ కోఆర్డినేటర్ మౌనిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ కుమారి మాట్లాడుతూ భాధితులు రక రకాల మానసికంతో బాధ పడ్తుంటారు మీరు అవ్వని మర్చిపోయి మంచి నడవడికను అలవాటు చేసుకొని, అందరు కలిసి నవ్వుతూ ఆనందంగా గడపాల్ని, మనస్థాపం తో బాధపడుతుంటే ఆరోగ్యశీ పాడవుతుంది అని , ఉన్న దాంట్లో సర్దుకోవాలని అప్పుడే జీవితం ఆనందం తో ఉంటారు అని మానసికంగా బలంగా ఉంటేనే జీవితం లో ముందుకి వెళ్తారని ఆమె వివరించారు. Conare ngo ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మౌనిక బాలల హక్కుల గురించి, బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్, హెల్ప్లిన్ నెంబర్ 1098 గురించి వివరించారు. పట్టణ నీర్యాశ్రుల వసతి గృహం ప్రెసిడెంట్ అయిన శకుంతల అందరు చెప్పినటువంటి మాటలని భాధితులు వినియోగించుకొని మానసికంగా ధృడశీగా ఉండాలని భాధితులని కోరారు. ఈ కార్యక్రమంలో నిరాశయ గృహ గృహ నిర్వాహకురాలు,టేకర్ గౌతమి పాల్గొన్నారుద

## రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో జ్ఞాని ఆర్చరీ అకాడమీ ఆర్చర్స్ ప్రతిభ

### జాతీయ స్థాయికి ఇద్దరు ఎంపిక



**కర్నూలు ప్రతినిధి, మార్చి 13,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఈనెల 11, 12, 13 తేదీలలో నూజివీడులోని శ్రీ శారతి ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ లెవెల్ ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీలలో జ్ఞాని ఆర్చరీ అకాడమీ ఆర్చర్స్ ప్రతిభ చాటారు.
ఈ పోటీలలో అండర్10 విభాగంలో ఎన్. నంది రెడ్డి గుణిత్ రెడ్డి (4వ తరగతి, ఎడిఫై వరల్డ్ స్కూల్) అద్భుత ప్రదర్శనతో టాప్ టెన్‌లో నిలిచాడు. అలాగే అండర్13 రికర్వ్ విభాగంలో కె. అవంతిక (7వ తరగతి, పి.ఎం.శ్రీ కేంద్రీయ విద్యాలయ, కర్నూల్) కూడా టాప్ టెన్‌లో స్థానం సంపాదించింది.
ఈ విజయంతో వీరిద్దరూ జాతీయ స్థాయి ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపిక కావడం విశేషం. ముఖ్యంగా శుక్రవారం రోజున జరిగిన రికర్వ్ విభాగ పోటీలలో జ్ఞాని ఆర్చరీ అకాడమీకి చెందిన ఆర్చర్స్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన క్రీడాకారులను కోచ్ మరియు అకాడమీ ప్రతినిధులు అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## యుటియుసి ఆంధ్రప్రదేశ్,కొత్త కమిటీ

# గౌరవ అధ్యక్షులుగా జూపల్లి జానకీరాములు

**విజయవాడ ప్రతినిధి,**
**మార్చి 13,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
యుటియుసి ఆంధ్రప్రదేశ్, గౌరవరాష్ట్ర అధ్యక్షులుగా జూపల్లి జానకీరాములు ఎన్నికైయ్యారు. శుక్రవారం గాంధీనగర్ యుటియుసి కార్యాలయంలో ఆ సంస్థ గౌరవ అధ్యక్షులు జానకీరాములు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో మహాసభ గత నెలలో నిర్వహించామన్నారు. ఆ సందర్బంగా ఏర్పాటు చేసిన కమిటీని ఈ సందర్బంగా విలేకరులకు వివరించారు. ఆంధ్రప్రదేశ్,రాష్ట్ర అధ్యక్షులుగా ఎ. ఆనంద్, ఉపాధ్యక్షులుగా కె. సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శిగా ఎ. శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిగా ఎ. స్వామి, ఎ. చంద్ర, ఎ. సుబ్బరాయుడు, కోశాధికారిగా నరేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులుగా పి. వి. నరసింహారావు, ఎ. అయ్యన్న తిప్పన్న, నరసింహాలు ఎన్నికైయ్యారని చెప్పారు. ఈ



సందర్బంగా 8 తీర్మాణాలను ఆమోదించామన్నారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు మేజర్, మైనార్ పంచాయతీలని విభజన చేయకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, అందరికి ప్రభుత్వమే ఒకటోవ తేదీ జీతాలు ఇవ్వలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకున్న జీఓని అమలు చేయలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ నౌకరులను చదువు ప్రతిపదితకగా పదోన్నతులు కల్పించాలన్నారు. వారికున్న జీఓను అమలు చేయాలని, తెలంగాణ వలె పే స్కేల్ ను అమలు చేయలన్నారు. అంగన్వాడీ, ఆశ, ఎయండి వర్కర్ ల జీతాలు పెంచాలని కోరారు. అంగన్వాడీల సెంటర్లను మరిన్ని పెంచాలని, మండల, రెవెన్యూ డివిన్ పరిధిలో కేంద్రీకృతం చేయలన్నారు. సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం కనీస వేతనం 26 వేలు అందరు వర్కర్ లక ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు అయినప్పటికి ఆశించిన స్థాయిలో వారి జీతాలు లేవు కనుక వారికి రేషన్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. మున్సిపల్ శాఖలోని ఉద్యోగులను భర్తీ చేయాలని, అన్ని శాఖల్లో, విభాగాల్లో పనిచేసే కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అవుట్ సోరింగ్ ఉద్యోగులను కొత్త గా భర్తీ చేయాలని, సీనియరీటి, చదువునుబట్టి పదోన్నతి కల్పించాలన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కోనసాగించాలని, నూతనంగా తీసుకోచ్చిన జీరామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు మూడి సరుకు ఉచితంగా అందించాలని, సహకార చట్టాల ద్వారా రుణాలు మంజూరు చేసి, సబ్సిడీలు ఇచ్చి, చేనేతను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఎన్నికైనా రాష్ట్ర నాయకులందరు పాల్గొన్నారు

# సింగిల్ విండో నూతన అధ్యక్ష, డైరెక్టర్లుగా బాధ్యతలు

## అధ్యక్షుడికి మంత్రి ఫోన్‌లో అభినందనలు -కూటమి దేయం .. రైతుల సంక్షేమమే లక్ష్యం

**శ్రీ సత్యసాయి / తాడిమర్రి, మార్చి 13,(రిపబ్లిక్ న్యూస్ ):**
తాడిమర్రి సింగిల్ విండో నూతన అధ్యక్షుడుగా కునుకుంట్ల వడ్డీ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లుగాఆకులేటి లక్ష్మీనారాయణ, అనుగుతి రమణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహాయక పరపతి సంఘం సింగిల్ విండోలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షునిగా కునుకుంట్ల వడ్డీ శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే డైరెక్టర్లుగా ఆకులేటి లక్ష్మీనారాయణ, అనుగుతి రమణ తమ పదవులకు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులకు ఎన్డీఏ కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు హాజరై నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, డైరెక్టర్లను అభినందించారు. ఇదిలా ఉండగా ర మంత్రి సత్య కుమార్ యాదవ్ రాష్ట్ర క్యాబినెట్



సమావేశంలో పాల్గొనాల్సి రావడంతో ఈ కార్యక్రమానికి వ్యక్తిగతంగా హాజరుకాలేకపోయారు. అయినప్పటికీ కార్యక్రమం జరుగుతున్న సమయంలోనే సింగిల్ విండో అధ్యక్షునిగా ఎన్నికైన కునుకుంట్ల వడ్డీ శ్రీనివాస్ రెడ్డి గారికి ఫోన్ చేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

**గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఆర్థిక సహాయం**

ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.., తాడిమర్రి ప్రాథమిక వ్యవసాయ సహాయక పరపతి సంఘానికి అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల శ్రీనివాస్ రెడ్డి ని అభినందిస్తూ, రైతుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఆర్థిక సహాయం, వ్యవసాయ సేవలు అందించడంలో సింగిల్ విండోలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రైతుల అభివృద్ధి, సహకార రంగ బలోపేతం దిశగా నూతన కమిటీ సమర్థంగా పనిచేయాలని మంత్రి సూచించారు. తాడిమర్రి మండలంలో రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా ఈ సంఘం పనిచేస్తుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభ్యున్నతికి తీసుకుంటున్న పథకాలను రైతులకు అందించడంలో ఈ సంస్థలు వారధిగా నిలవాలని కూడా సూచించారు. మంత్రి వ్యక్తిగతంగా ఫోన్ చేసి అభినందనలు తెలియజేయడం పట్ల నూతన అధ్యక్షుడు కునుకుంట్ల వడ్డీ శ్రీనివాస్ రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తూ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సంఘాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, రైతులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 6 నెలల్లో స్థానిక ఎన్నికలు!

## ఇప్పటి నుంచే సమాయత్తమవ్వండి

**అమరావతి, మార్చి 13 రిపబ్లిక్ న్యూస్**



స్థానిక సంస్థల ఎన్నికలు ఆరు నెలల్లో జరిగే అవకాశం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. వాటికి ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని మంత్రివర్గ సహచరులకు సూచించారు. శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రిమండలి సమావేశంలో ఎజెండా అంశాలపై చర్చ అనంతరం తాజా రాజకీయ పరిస్థితులపై ఆయన వారితో చర్చించారు. జగన్ ఐదేళ్ల ఏలుబడిలో రాష్ట్రంలో చేసిన విధ్వంసాన్ని వివరిస్తూనే.. గత 20 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించాలని కోరారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని ఎన్నికల్లో మనం గెలిచామని.. ఎన్నిక ఏదైనా కూటమిదే గెలుపు కావాలని స్పష్టం చేశారు. మంత్రులు క్షేత్రస్థాయి పర్యటనలను పెంచాలన్నారు. రైతులకు సాగునీటిని సకాలంలో అందించడంపై దృష్టి సారించాలని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడిని ఆదేశించారు. మే 15వ తేదీకల్లా సాగునీటి విడుదల జరగాలని తేల్చిచెప్పారు. ఈలోగానే కాల్వలు, డ్రెయిన్లను శుభ్రం చేయించాలన్నారు. జగన్ జమానాలో నిర్లక్ష్యానికి గురైన ఎత్తిపోతల పథకాలను తిరిగి గాడిలో పెట్టాలని సూచించారు. ఆ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సుమారు 7 లక్షల ఎకరాలకు నీరు అందలేదన్నారు. చివరి ఎకరాకూ నీరు చేరాలన్న లక్ష్యంతో పనిచేయాలని మంత్రులను కోరారు. ఏప్రిల్ నుంచి 90 రోజులు రాష్ట్రవ్యాప్తంగా జలధార కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా దీనికి రూపకల్పన చేశామన్నారు. పంచాయతీల్లో పన్నుల వసూలు బాగా జరుగుతోందని.. ఇదే తరహాలో నీటి తీరువా వసూలు దిశగా నీటి సంఘాలను సన్నద్ధం చేయాలని మంత్రి నిమ్మలకు సూచించారు.

# పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ మూడవ విడత నిధుల జమ కార్యక్రమం

## సి.బెళగల్‌లో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వ్యాఖ్య







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 13)**
పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం కింద మూడవ విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమం శుక్రవారం సి.బెళగల్ టౌన్‌లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులకు ఆర్థికంగా అండగా నిలవడానికి కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం కలిసి పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో నిధులను జమ చేస్తున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది అని, రైతులు బలంగా ఉంటేనే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. 202526 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46 లక్షల మంది రైతులకు మూడు విడతలుగా మొత్తం రూ. 8,985 కోట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. కోడుమూరు నియోజకవర్గానికి చెందిన 35,052 మంది రైతులకు సుమారు రూ.19.72 కోట్లను అందిస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, టీడీపీ నాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ వారి సహకారంతో స్కూల్ విద్యార్థులకు పరీక్షల కిట్ల పంపిణీ

**-పి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు అయ్యన్న.**



**ఓర్వకల్లు ప్రతినిధి, మార్చి 13,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్ మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్షల కిట్లను పంపిణీ చేశారు. బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ వారి సహకారంతో ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు మరియు ఇతర అవసరమైన సామగ్రితో కూడిన పరీక్షల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బయన్న మాట్లాడుతూ విద్యార్థులు పోటీ స్ఫూర్తితో చదువుకుని రేపు జరగబోయే పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రతి విద్యార్థి పరీక్షలను ధైర్యంగా రాసి ఉన్నత లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రగతిశీల విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ సంఘం ఎప్పటికప్పుడు సహకారం అందిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయ్యన్న,పాఠశాల ఉపాధ్యాయులు మునిస్వామి, ప్రవీణ్ కుమార్,రాజు, విద్యార్థి నాయకులు స్వామి, శీను, గిరి, వేల్పుల సురేష్, అమృత రాజు విద్యార్థులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## డొమెస్టిక్ గ్యాస్‌పై అపోహలు వద్దు

# జిల్లాలో సరిపడా స్టాక్ ఉంది

**వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన పెంచాలి**

**నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు : జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 13)**
గృహ అవసరాల (డొమెస్టిక్) గ్యాస్ వినియోగదారులు గ్యాస్ కొరతపై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ స్పష్టం చేశారు. జిల్లాలో గ్యాస్ సరఫరా సాధారణంగా కొనసాగుతుందని, వినియోగదారులు భయపడి అదనంగా సిలిండర్లు నిల్వ చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా వినియోగదారుల రక్షణ మండలి (డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్) సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్యాస్ ప్లాంట్లలో సాధారణంగా 3 నుండి 6 రోజుల అవసరానికి సరిపడా స్టాక్ నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలిపారు. వాణిజ్య సంస్థల కోసం కేంద్ర ప్రభుత్వం కొన్ని రేషనింగ్ విధానాలు అమలు చేస్తున్నప్పటికీ, గృహ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. ఆసుపత్రులు, హాస్టళ్లు, జైళ్లు వంటి అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

వినియోగదారుల రక్షణ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా పౌరులు, విద్యార్థుల్లో ఈ చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. మార్కెట్‌లలో విక్రయించే వస్తువుల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

ఆహార భద్రత విషయంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు, సివిల్ సప్లైస్ విభాగం కీలక పాత్ర పోషించాలని సూచించారు. చిన్న ప్యాకెట్లలో అమ్మే వస్తువులు, హోటళ్లలో లూజ్‌గా విక్రయించే ఆహార పదార్థాల నాణ్యతపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బిర్యానీ, ఇడ్లీ వంటి వంటకాలలో ఉపయోగించే పదార్థాల నాణ్యతను కూడా పరిశీలించాలని ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. ఇటీవల కొన్ని కమర్షియల్ సంస్థల్లో గృహ అవసరాలకు ఉపయోగించే ఎల్పిజి సిలిండర్లను వినియోగిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. గత వారంలో నిర్వహించిన తనిఖీలలో సుమారు 300 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలులో క్షేత్రస్థాయిలో మరింత కఠిన చర్యలు అవసరమని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్లు క్రమబద్ధంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. మున్సిపాలిటీలు, పంచాయతీలు నీటి సరఫరా సమయంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలోని నీటి సరఫరా వ్యవస్థలను ఆర్‌డబ్ల్యూఎస్ విభాగం తరచుగా తనిఖీ చేయాలని సూచించారు.

పెట్రోలియం ఉత్పత్తుల నాణ్యతను మెట్రాలజీ విభాగం నిరంతరం పరిశీలించాలని, కిరాణా దుకాణాల్లో తూనికలను మున్సిపల్ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. రైతు బజార్లు, మార్కెట్ యార్డుల వంటి రద్దీ ప్రాంతాల్లో వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, ఆర్టీవో భరత్ చవాన్, డీఎస్ఓ రఘువీర్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, ఏపీఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఈఈ భాస్కర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాముడు, కర్నూలు మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ శివ మోహన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మెహబూబ్ ఖాన్, ఆదోని డివిజన్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఈసా భాష తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉన్నత విద్య వైపు అడుగులు వేయాలి





**అనంతపురం ఎస్కేయూ,మార్చి 13,( రిపబ్లిక్ న్యూస్ ):**
శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు ఆచార్య ఎన్ ఆర్ సదాశివరెడ్డి మడకశిరలోనీ ఎస్ వై టి ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ అలాగే శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలోనూ శుక్రవారం విద్యార్థులకు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కలిగించారు. ఆచార్య ఎన్ఆర్ సదాశివరెడ్డి ప్రసంగిస్తూ డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఉన్నత విద్య ఉపాధి అవకాశాలపై అవగాహన కలిగించారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్, సైన్స్ విభాగాలలో అందిస్తున్న బోధన పరిశోధన అంశాలపై వసతులు సౌకర్యాలు, విశ్వవిద్యాలయంలోని లైబ్రరీ, అటల్ ఇంక్ బేసిన్ సెంటర్ , విద్యార్థుల సాధిస్తున్న విజయాలు, ఉన్నత విద్య ప్రయోజనాలు తదితర వాటిపై విద్యార్థులకు చక్కగా అవగాహన కలిగించారు. విద్యార్థులు తమ ఉజ్వలమైన భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని కోరారు.

**ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొండి**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ యువత నిరంతరం అధ్యయనం వైపు అడుగులు వేయాలని, జీవితాన్ని చక్కగా దిద్దుకొని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ .ఎ.ఎ. నాగేంద్ర , పరిశోధకం విద్యార్థి ఎం నాగరాజు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మధుసూదన్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఉన్నత విద్యపై జరిగిన అవగాహన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కింద రూ.154.94 కోట్లు రైతుల ఖాతాల్లో జమ

**జిల్లాలో 2,72,757 మంది రైతులకు లబ్ధి తక్కువ నీటితో పండే పంటలపై దృష్టి పెట్టాలి : జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 13)**
రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవపీఎం కిసాన్ పథకాల కింద జిల్లాలో అర్హులైన 2,72,757 మంది రైతులకు రూ.154.94 కోట్లు జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి తెలిపారు. శుక్రవారం జోహారాపురం సచివాలయంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవపీఎం కిసాన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మూడవ విడత నిధుల విడుదల కార్యక్రమంలో కలెక్టర్ డా.ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 2.72 లక్షల మంది రైతులకు రూ.154 కోట్లకు పైగా నిధులు జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు సేవా కేంద్రాల వారీగా పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నేల స్వభావాన్ని బట్టి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని సూచించారు. వరి పంటకు అధిక నీరు అవసరం కావడంతో దానిని తగ్గించి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో 6,300 హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిని అమలు చేసినట్లు తెలిపారు. వచ్చే ఏడాది ఈ లక్ష్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. అలాగే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పశువుల మేత కోసం ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. భూసారం పరిరక్షణతో పాటు రైతుల ఆరోగ్యానికి ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు చేస్తుందని, ఇప్పటికే జిల్లాలో సుమారు మూడో వంతు గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం అమలవుతోందని తెలిపారు. రైతులకు మంచి ధరలు వచ్చే పంటలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్, కర్నూలు అర్బన్ తహసిల్దార్ రవి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సహా అనుచరుల దౌర్జన్యం..

**యర్రావారిపాలెం లో అనుచరులతో హల్ చల్.. -భూ వివాదంపై ఉద్రిక్తత..**



**మదనపల్లి మార్చి 13 - (రిపబ్లిక్ న్యూస్) -** యర్రావారిపాలెం మండల కేంద్రంలో చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దేవర మనోహర్ దౌర్జన్యం చేయడంతో భూ వివాదం పై తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. యర్రావారి పాలెం సంతగేటు సమీపంలో ఉన్న భూమి విషయంలో జనసేన ఇంచార్జ్ దేవర మనోహర్ అనుచరులతో శుక్రవారం హల్చల్ చేశారు. స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. యర్రావారిపాలెం లోని స్థానిక సంతగేటుకు ఎదురుగా ఉన్న యర్రా గుణసుందరి కి చెందిన సర్వే నంబర్ 1310/2బీ లో సుమారు 0.36 సెంట్ల స్థలం ఉంది. ఆ స్థలం పై కన్నేసిన జనసేన ఇంచార్జ్ దేవర మనోహర్ నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలను సృష్టించి ఆ భూమి తనదేనంటూ ఆ భూమిలోకి తన అనుచరులతో కలిసి అక్రమంగా చొరబడి భూమిని చదును చేసేందుకు యంత్రాలతో సిద్ధపడ్డాడు. విషయం తెలుసుకున్న భూ యజమానులు అడ్డుకోవడానికి ప్రయత్నించారు. దీంతో అనుచరులకు భూ యజమానుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ సందర్భంగా భూ యజమానులు మాట్లాడుతూ గతంలో పలుమార్లు తన అనుచరులతో కలిసి తనది కాకపోయినా మాకు సంబంధించిన స్థలంలోకి దౌర్జన్యంగా ప్రవేశించి రాతి కుసాలను పగుల గొట్టారని ఆరోజు మేమంతా కలిసి అడ్డుపడటం తో వెనుతిరిగారని భూ యజమానులు చెప్పుకొచ్చారు. ప్రస్తుతం అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూయజమానులను బెదిరించడంతో భయభ్రాంతులకు గురైన భూయజమానులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి దేవర మనోహర్, అతని అనుచరుల వల్ల తమకు ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేశారు. తమ భూమిలోకి అక్రమంగా చొరబడి పనులు నిర్వహిస్తున్నారని, తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. అదే విధంగా మండల రెవెన్యూ అధికారులను కూడా కలిసి తమ భూమిని ఆక్రమణదారుల నుంచి కాపాడాలని బాధితులు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు..

# వ్యవసాయం లాభసాటిగా మార్చడమే ధ్యేయం

**- ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**


**అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధుల విడుదల**

**బండి ఆత్మకూరు మండలంలో 7734 రైతులకు రు.4.57 కోట్లు**

**నియోజకవర్గంలో 25 వేల మంది రైతులకు 14. 62 కోట్లు**

**నేరుగా రైతుల ఖాతాల్లో జమ**

**రైతులతో కలిసి కార్యక్రమాన్ని వీక్షించిన ఎమ్మెల్యే**



**బండి ఆత్మకూరు, మార్చి 13 (రిపబ్లిక్ న్యూస్):-** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం కోసం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద రైతుల ఖాతాల్లో నేరుగా రూ.20 వేలు నగదు విడతలవారీగా జమ చేయడం జరుగుతుందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధుల విడుదల సందర్భంగా శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే రైతులతో కలిసి వీక్షించారు. ముందుగా ఆయన మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, టిడిపి మండల ఇన్చార్జి ముమ్మడి నాగ కృష్ణారెడ్డి, రైతులు, వ్యవసాయ సిబ్బందితో కలిసి సంత జూటూరు సమీపంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో స్థానిక రైతులు ప్రస్తుతం జరుగుతున్న నేషనల్ హైవే పనులతో రైతులకు సాగు నీటికి ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన రైతులకు ఇబ్బంది రానివ్వకుండా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం లక్ష్మీ జనార్ధన స్వామి ఆలయానికి చేరుకోనీ స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి నాగ ప్రసాద్ పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని శ్రీశైలం నియోజకవర్గం సంబంధించిన 25018 వేల మంది రైతులకు రూ 14.62 కోట్ల రూపాయల విలువ గల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు, ఆర్థిక అభివృద్ధి కోసమే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా 7734 రైతు కుటుంబాలు రూ 4.57 లక్షల రూపాయలు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా 25018 మంది రైతులకు రూ 14.62 కోట్ల నిధులు జమ కానున్నాయని ఆయన సభ మూలకంగా వెల్లడించారు. ఈ విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.4 వేలు, కేంద్ర వాటా రూ. 2 వేలతో కలిపి మొత్తం రూ.6వేలు ప్రతి రైతు కుటుంబానికి జమ చేయడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. ఒక్కో రైతు కుటుంబానికి కేంద్ర సాయంతో కలిపి ఏడాదికి రూ.20వేలు అనగా కేంద్రం ఇచ్చే రూ.6000 సాయంతో కలిపి, రాష్ట్రప్రభుత్వం మరో రూ.14 వేలు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తుందన్నారు. మొదటి, రెండో విడతల్లో రూ.5 వేలు, మూడో విడత రూ.4వేలు చొప్పున కూటమి ప్రభుత్వం అందిస్తోందన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని గౌహతి వేదికగా శుక్రవారం సాయంత్రం జరిగిన పీఎం-కిసాన్ 22వ విడత నిధుల విడుదల అలాగే ఆంధ్రప్రదేశ్ లోని గన్నవరంలో అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడవ విడత విడుదల చేశారు. బటన్ నొక్కి నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా పీఎం కిసాన్ రూ.2వేలు,అన్నదాత సుఖీభవ రూ.4వేలు నగదు జమ చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.

ఫార్మర్ ఐడి తప్పనిసరి



రైతులకు ఫార్మర్ ఐడి తప్పనిసరి చేయబడింది, 11 అంకెల విశిష్ట సంఖ్య కలిగిన రైతులు మాత్రమే పీఎం కిసాన్ నగదు లబ్ధి పొందుతారనీ స్పష్టం చేశారు. అనంతరం జి రాంజీ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన వంద రోజుల పనిని 125 రోజులకు పెంచిన పని దినాల కరపత్రాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో గాయత్రి,టిడిపి నాయకులు నందిపాటి నరసింహారెడ్డి, కంచర్ల సురేష్ రెడ్డి, మనోహర్ చౌదరి, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ భరద్వాజ శర్మ, స్థానిక టిడిపి నాయకులు లక్ష్మిరెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు విజయం సుబ్బారెడ్డి,జాకీర్ ఖాన్, వెంకటాపురం శ్రీనివాసులు, వివిధ గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 13 రిపబ్లిక్ న్యూస్**

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎంఆర్సి భవనం వద్ద ఘనంగా వేడుకలను నిర్వహించారు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల సహకారంతో కార్యక్రమం జరిగింది మండల విద్యాశాఖ అధికారులు కేశవరెడ్డి మాట్లాడుతూ మహిళా విద్యాభివృద్ధి కోసం కృషిచేసి భారతదేశంలోని మొట్టమొదటి మహిపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని మహిళా ఉపాధ్యాయులకు తెలియచేసారు ఎంఈఓ 2 తిరుమలమ్మ మాట్లాడుతూ మహిళల పైన జరుగుతున్న దాడులను అణచివేయుటకు చట్టాలు ఇంకా కట్టిన తరం చేయాలని సమాజంలో ఎదురయ్యే సమస్యలను ప్రతిఘటించే స్థాయికి మహిళలు ఎదగాలని చెప్పారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు లింగమూర్తి, శ్రీనివాసులు మరియు వసంతమ్మ, సూర్య ప్రకాష్, వినోద్ కుమార్, గిరి మాట్లాడుతూ నేటి మహిళలు భూమి నుండి ఆకాశం వరకు అన్ని రంగాలలోనూ ముందున్నప్పటికి ఇంకా పూర్తిస్థాయిలో మహిళా సాధికారత సాధించాలని అందుకు అందరూ కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తిరుమలమ్మ , సీనియర్ మహిళా ఉపాధ్యాయిని స్వరూపారాణిని సత్కరించడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లింగమూర్తి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సహదేవ, నాయకులు బాబు రమేష్, సుధాకర్ నాయుడు, మురళీమోహన్, నాగరత్నమ్మ, సుమిత్ర, స్రవంతి , గణేష్, కృష్ణవేణి, మురళి, జగన్నాథ రాజు, సబ్బీర్ అహమద్, అంజలి, శంకర ,రమేష్, తులసి రామ్ మరియు అధిక సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాకతి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ

**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 13 రిపబ్లిక్ న్యూస్**



మండలంలోని పంచాయతీ కేంద్రం కాకతి ప్రాథమికోన్నత పాఠశాలకు సంబంధించిన ప్రహరీ గోడ నిర్మాణానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి భూమి పూజ చేశారు గ్రామంలోని పాఠశాల చుట్టూ ప్రభుత్వం నుంచి రూ 15 లక్షలు మంజూర అయింది. గతంలో పాఠశాల ఆవరణమునందు క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపణల మధ్య అప్పట్లో గువ్వల రమేష్ రెడ్డి ప్రహరీ గోడ నిర్మాణానికి హామీ ఇచ్చారు దీంతో పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి అదేవిధంగా జిల్లా కలెక్టర్ ను ఆయన సంప్రదించి ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు తెచ్చారు మాట నిలుపుకున్న గువ్వల రమేష్ రెడ్డికి ,నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్లకు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమయ్యే ఎలాంటి పనులనైనా చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని దేశం సందర్భంగా ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలి

**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 13 రిపబ్లిక్ న్యూస్**



క్రమం తప్పకుండా పారిశుద్ధ చర్యలను చేపట్టాలని డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ అన్నారు చౌడేపల్లి మండలం దుర్గ సముద్రం గ్రామపంచాయతీ లో ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ను తనిఖీ చేసి గ్రీన్ అంబాసిడర్లకు నిర్వహణ చేసే విధంగా తగు సూచనలు ఇవ్వడం జరిగినది. ప్రతిరోజు గ్రీన్ అంబాసిడర్లు ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త తీసుకొని వచ్చి షెడ్ నందు వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తగు సూచనలు ఇవ్వడం జరిగినది . దుర్గ సముద్రంలో ఉన్న ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో సమావేశమై ప్రతి ఒక్కరి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్తను గ్రీన్ అంబాసిడర్లు లకు అందజేయవలెను.గ్రీన్ అంబాసిడర్లు ప్రతి ఇంటి నుండి తీసుకొని రావలెనని వారికి సూచనలు ఇవ్వడం జరిగినది అలాగే వారి తల్లిదండ్రులను ఐవిఆర్ఎస్ కాల్స్ వచ్చినప్పుడు ఒకటి నొక్కండి అని వారికి తెలియజేయడమైనది.తర్వాత సచివాలయాన్ని సందర్శించి సచివాలయం సిబ్బందిని తగు సూచనలు ఇచ్చి సచివాలయంలో ప్రతి పనిని సక్రమంగా నిర్వహించి అన్ని రికార్డు సక్రమముగా ఉంచుకోవాలని తగు సూచనలు ఇవ్వడం జరిగినది పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది , సర్పంచు, గ్రీన్ అంబాసిడర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# ఈ మహాపాపానికి బాధ్యులెవరు..

**- ఇది జాతీయ రహదారి కాదు - మృత్యు రహదారి..**

- రోడ్డు నిర్మాణం పూర్తయినప్పటి నుంచి వందల సంఖ్యలో ప్రమాదాలు..
- గాల్లో కలిసిపోయిన అనేక మంది ప్రాణాలు..
- ములకల చెరువు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..
- అక్కడికక్కడే ఒకరు మృతి..
- ఆస్పత్రికి తరలిస్తుండగా మరొకరు మృతి..



**మదనపల్లి మార్చి 13 - (రిపబ్లిక్ న్యూస్) -**

24/7 ప్రతి రోజు ప్రతిగంట ప్రతి నిమిషం ఈ మార్గం మృత్యు మార్గముగా మారుతోంది. ఎక్కడో ఒకచోట తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఎన్ హెచ్ 42 జాతీయ రహదారి. ముంబై టు చెన్నై నేషనల్ హైవే మార్గం. సంవత్సరం కు ముందు రోడ్డు నిర్మాణం జరిగినప్పటి నుంచి ఈ సంవత్సర కాలంలో మదనపల్లి నుండి ములకలచెరువు మార్గ మధ్యంలో లెక్క లేనన్ని యాక్సిడెంట్లు జరిగి అనేక మంది ప్రయాణికులు, యువత ప్రాణాలు కోల్పోయారు. తాజాగా గురువారం అర్ధరాత్రి సమయంలో ములకలచెరువు కొండ కింద గేటు మలుపు వద్ద హైవే పై జరిగిన ప్రమాదంలో కారు - టమోటా వాహనం - లారీ మూడు వాహనాలు ప్రమాదానికి గురై ఇద్దరు ప్రాణాలు కోల్పోగా మరి కొంత మంది తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదంలో టమోటా తరలిస్తున్న వాహనం బోల్తా పడి టమోటా క్రేట్లు చల్లా చెదురుగా పడ్డాయి. దీనికంతటికీ ప్రధాన కారణం ఈ ప్రధాన రహదారి నేషనల్ హైవేగా మార్చి కూడా హైవే స్వరూపంగా కాకుండా అనేక మలుపులతో నిర్మితమైంది. దీనికి కారణం గతంలో దీని నిర్మాణం చేపట్టిన నిర్మాణ సంస్థ బడా రాజకీయ వేత్తలది కావడమేనని గుసగుసలు వినిపిస్తున్నాయి. సుమారు హైవే ప్రతిపాదన వచ్చినప్పుడు అప్పట్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు జాయింట్ కలెక్టర్ గా పనిచేసిన ప్రద్యుమ్న ముందు చూపుగా ములకలచెరువు నుంచి మదనపల్లి వరకు అనేక మలుపులు వంకర టింకర్లు లేకుండా ఈ రహదారిని చక్కగా నిర్మితమయ్యే విధంగా సర్వే చేయించారు. కానీ తర్వాత కాలంలో ఈ రోడ్డుకు అనుమతులు వచ్చే మునుపు అధికార పార్టీ రాజకీయ వేత్తల కనుసనల్లో నడిచింది. కేంద్ర ప్రభుత్వ సర్వే సంస్థ అయినప్పటికీ కూడా ఇక్కడ వారిని కాదని ఎవరు ఏమి చేయలేకపోయారు. తమకు అనుకూలమైన వ్యక్తుల ఇల్లు పొలాలకు పెట్రోల్ బంకులకు అనుకూలంగా రోడ్డును మలిచారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాళ్లు చేసిన స్వార్థానికి తత్ఫలితమే నేడు ఈ వంకర టింకర రోడ్లు మృత్యు మార్గంగా మారిపోయాయి. ఇప్పుడు ఈ మార్గం అనేక మందికి మరణ దండన విధిస్తోంది. ప్రభుత్వ పెద్దలు ఇప్పటికైనా స్పందించి ఈ ఎన్ హెచ్ 42 రోడ్డును స్ట్రైట్ లైన్ గా మార్చి 4 లైన్ల రహదారిగా నిర్మిస్తే చాలా వరకు ప్రమాదాలు తగ్గుతాయి. ఇప్పటికైతే వేలాది మంది రోడ్డు ఈ మృత్యు మార్గంలో ప్రాణాలు కోల్పోయారు. ఇక నైనా ప్రభుత్వం వాస్తవాన్ని గ్రహించి నాలుగు లైన్ల రహదారిగా మారిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇక ప్రమాద విషయానికొస్తే ఓ కుటుంబం అనంతపురం నుండి తమిళనాడు రాష్ట్రంలో పెరాలసిస్ కు స్థావరమైన వాజీపేట కు వెళ్తుండగా ములకలచెరువు దాటిన కొద్ది సేపటికి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆ మహిళ ను మృత్యువు కబళించింది. తీవ్రంగా గాయపడిన మరొక్కరిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. ఆరోగ్యం బాగు కోసం వెళ్తుంటే మధ్యలోనే ప్రాణాలు గాల్లోకి కలిసిపోయాయి..

## ఘనంగా అల్ ఇండియా సమతా సైనిక్ దళ్ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఏఐ ఎస్ ఎస్ డి రాష్ట్ర ఉప అధ్యక్షులు దళిత రత్న సాయమొల్ల -నర్సింగ్ రాజ్**

**సంగారెడ్డి మార్చ్ 13 (రిపబ్లిక్ న్యూస్ )**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గుండ్ల మాచ్ నూర్ పాలపనూర్ బోర్పట్ల రెడ్డి ఖానాపూర్ చింతలచెరువు సదులానగర్ గ్రామంలో ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఏ ఐ ఎస్ ఎస్ డి ఆధ్వర్యంలోమార్చ్ 13 శుక్రవారం రోజు ఉదయం 10:00గంటలకు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఏ ఐ ఎస్ ఎస్ డి జెండా ఆవిష్కరణ ఘనంగా నివాళులర్పించిన దళిత రత్న సాయమొల్ల నర్సింగ్ రాజ్ రాష్ట్ర ఉపా అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగం నిర్మాత భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్వయంగా స్థాపించిన సామాజిక విప్లవ సైన్యం అల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మార్చ్ 13 ఘనంగా నిర్వహించడం జరిగింది అన్ని అ



సంఘము రాష్ట్ర ఉప అధ్యక్షులు దళిత రత్న సాయమొల్ల నర్సింగ్ రాజ్ మాట్లాడుతూ 1927మార్చ్ 13న బాబాసాహెబ్ అంబేద్కర్ అణగారిన వర్గాల ఆత్మగౌరన ఆత్మ గౌరవ రక్షణ కోసం సామాజిక సమానత్వం కోసం ఈ క్రమశిక్షణతో కూడిన సైనిక్ దళాన్ని ఏర్పాటు నేటితో ఈ సంస్థ విజవంతంగా 99ఏళ్ళు పూర్తి చేసుకొని చారి త్రాత్మకమైన 100వ సంవత్సరాలశీ లోనికి (శత్తాబద్ది వసంతశీ) అడుగు పెడుతుండమటం గర్వం కారణం ఆయన అన్నారు ఈ సందర్భంగాసమతా సైనిక్ దళ్ నీలి జెండాను ఆవిష్కరణ చేసి బాబాసాహెబ్ ఆశయాసాధనకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పునరాంకితం కావాలని అయన కోరారు అంటరానితనం కుల వివక్ష లేని సమసమాజ స్థాపనే లక్షశీగా అంబేద్కర్ రూపొందించి న ఈ దళం శతాబ్ది ఉత్సాహలలో బహుజనమేధావులు అంబేద్కర్ వాదులు యువకులు మరియు ప్రజలు ఈ కార్యక్రమం గ్రామ కమిటీ అధ్యక్షులు ఎస్. రాజు వార్డ్ సభ్యులు లక్ష్మి శ్రీనివాస్ దేవాదాయ కమిటీ అధ్యక్షులు వీరేశం నాగరాజు గొల్ల రాజు గౌతమ్ రత్న సంపత్ శ్రీనివాస్ శివ చింటూ తదితరులు పోలుగొన్నారు

# పరిమళించిన శిష్యుడి దాతృత్వం

**గురువు పై గౌరవాన్ని చాటుకున్న విద్యార్థి**

**పేద విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ**

**శ్రీ సత్యసాయి / లేపాక్షి ఎడ్యుకేషన్, మార్చి 13,(రిపబ్లిక్ న్యూస్)**

పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్ లు, పెన్నులు,పెన్సిల్లు తదితర పరీక్ష సామగ్రిని పరిమళించిన దాతృత్వంతో అందజేసి తన గురువుపై ఉన్న గౌరవాన్ని చాటుకున్నాడు ఓ పూర్వ విద్యార్థి. దీంతో శుక్రవారం స్థానిక వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మానవ హక్కుల పరిరక్షణ సంస్థ చైర్మన్, లేపాక్షి పి.ఎం. శ్రీ ఎం.జె.పి.బి.సి.డబ్ల్యూ.ఆర్ పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పోతురాజు ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. శుక్రవారం లేపాక్షిలోని మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలలో పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్షా సామగ్రిని వితరణ చేశారు.

**విలువలతో విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి**

అమెరికాలోని ఫ్లోరిడాలో స్థిరపడిన 2002 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి తన మాతృసంస్థపై ఉన్న ప్రేమను వ్యక్తం చేస్తూ, పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమైన అట్టలు, పెన్నులు సహా మొత్తం ఏడు రకాల పరీక్షా సామాగ్రితో కూడిన పరీక్ష సామగ్రి అందజేయాలని





ముందుకొచ్చారు. ఈ సామగ్రిని తన గురువైన రిటైర్డ్ ప్రిన్సిపాల్ పోతురాజు ప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించాలని కోరగా పోతురాజు ప్రసాద్ విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేసి పూర్వ విద్యార్థి దాతృత్వాన్ని కొనియాడారు.పదవీ విరమణ చేసిన తరువాత కూడా విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేస్తూ, మానవతా విలువలను ఆచరణలో చూపిస్తున్న పోతురాజు ప్రసాద్ వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శమని వక్తలు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం పరితపించే ఆయన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.

**ఉన్నత స్థానాలకు చేరుకోవడమే గురువులకు ఇచ్చే నిజమైన బహుమతి**

ఈ సందర్భంగా పోతురాజు ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తమ జీవితాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవడమే గురువులకు, దాతలకు ఇచ్చే నిజమైన బహుమతి అని పేర్కొన్నారు. పాఠశాల



ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఈ ఉదారతకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పోతురాజు ప్రసాద్, వారి సతీమణిని వివేకానంద జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొకే అందజేసి చాలువతో ఘనంగా సత్కరించారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ పి. సుందర్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ డివిజనల్ ట్రెజరర్ గొల్లపల్లి నాగేంద్ర, సభ్యులు కిష్టప్ప, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ చందన, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, పూర్వ తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ రామాంజనేయులు, పూర్వ విద్యార్థి శ్రీనివాసులు, అల్యూమ్నీ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో**

# 89వ విశ్వశాంతి మహాయాగ

**మహోత్సవంలో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి**



**కల్లూరు ప్రతినిధి, మార్చి 13,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు నగరంలో పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలో శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో "శ్రీకృష్ణ కాలచక్రం" శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం,89వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవము కార్యక్రమంలో వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్న ఈ మహా యాగ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాగ కార్యక్రమాలను దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా ప్రజలు సుఖశాంతులతో ఉండాలని దేవుడిని ప్రార్థించామని కాటసాని రామభూపాల్ రెడ్డి తెలిపారు

# కూలిన అమెరికా రీఫ్యూయలింగ్ విమానం

### ఇరాక్‌లో కూలినట్లు ప్రకటించిన అమెరికా

### తామే కూల్చామన్న ఇరాక్ రెబల్స్..తోసిపుచ్చిన అగ్రరాజ్యం



**వాషింగ్టన్,మార్చి 13 రిపబ్లిక్ న్యూస్**

అమెరికా వాయుసేనకు చెందిన రీఫ్యూయలింగ్ విమానం కేసీ-135 ట్యాంకర్ ఉత్తర ఇరాక్‌లో గురువారం కుప్పకూలింది. అయితే ఈ ప్రమాదంలో ఎంతమంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారో అమెరికా అధికారులు ప్రకటించలేదు. సహాయ కార్యక్రమాలు చేపట్టినట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై అమెరికా సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటన విడుదల చేసింది. రెండు సైనిక ట్యాంకర్ విమానాలు ల్యాండ్ అవుతుండగా ఈ ఘటన జరిగినట్లు వెల్లడించింది. రెండో విమానం సురక్షితంగా దిగినట్లు పేర్కొంది. మరోవైపు ఇరాక్‌కు చెందిన ఇస్లామిక్ రెసిస్టెన్స్ రెబల్ గ్రూప్ తామే అమెరికా విమానాన్ని కూల్చేసినట్లు ప్రకటించింది. ఈ గ్రూప్ ఇరాన్‌కు అనుకూలంగా పనిచేస్తోంది. ఆ సంస్థ అధికారిక టెలిగ్రామ్ ఛానెల్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. అయితే ఈ ప్రకటనను అమెరికా సెంట్రల్ కమాండ్ తోసిపుచ్చింది. శత్రువుల దాడి లేదా ఫ్రెండ్లీ ఫైర్‌లో ఇది కూలిపోలేదని వెల్లడించింది. ఈ ఘటనలో ఆరుగురు సిబ్బంది చనిపోయినట్లు ఇరాన్ మీడియా చెబుతోంది. కేసీ-135 స్ట్రాటోట్యాంకర్‌లో కనీసం ముగ్గురు సిబ్బంది ఉండాల్సి ఉంటుంది. వీరిలో పైలట్, కోపైలట్, ఆపరేటర్ ఉంటారు. వీరితోపాటు నేవిగేటర్, మిషన్ ఆధారంగా అదనపు సిబ్బందిని తరలిస్తుంటారు. ఇరాన్ యుద్ధంలో తీవ్రమైన పనిఒత్తిడి ఉన్న కార్యక్రమం విమానాలకు గాల్లో ఇంధనం నింపడమే. వందల సంఖ్యలో అమెరికా, ఇజ్రాయెల్ విమానాలు దాడులకు వెళుతుండటంతో ట్యాంకర్ విమానాల అవసరాలు గణనీయంగా పెరిగాయి.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**హైదరాబాద్,మార్చి 13 రిపబ్లిక్ న్యూస్**



దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గుముఖం పట్టాయి. గురువారంతో పోలిస్తే నేశుక్రవారం నాటి మార్కెట్లలో గోల్డ్, సిల్వర్ రేట్లు ఇంకాస్త దిగొచ్చాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో బంగారం, వెండి రేట్లను పరిశీలిస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధరపై రూ.980 పతనమై రూ.1,61,240కు చేరగా.. 22 క్యారెట్ల 10 గ్రాములపై రూ.900 తగ్గి రూ.1,47,800 వద్ద ట్రేడవుతోంది.ఇక వెండి విషయానికొస్తే.. క్రితం రోజుతో పోలిస్తే కిలో వెండిపై రూ.100 తగ్గింది. ప్రస్తుతం మార్కెట్లో కిలో వెండి ధర రూ.2,79,900గా ఉంది. అయితే.. గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడమే ధరల తగ్గుదలకు కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# జెఇఇ దరఖాస్తుదారులకు ఛాన్స్

**హైదరాబాద్,మార్చి 13 రిపబ్లిక్ న్యూస్** జేఈఈ మెయిన్ సెషన్-2 పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలనే వారికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుభవార్త చెప్పింది. దరఖాస్తు చేసుకొనేందుకు మరో చాన్స్ ఇచ్చినట్టు పేర్కొన్నది. విద్యార్థుల నుంచి పెద్దఎత్తున వినతులు వచ్చిన నేపథ్యంలో రిజిస్ట్రేషన్ విండోను అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించింది. గురువారం నుంచి శుక్రవారం రాత్రి 9 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. ఇప్పటికే సమర్పించిన దరఖాస్తుల్లో మార్పు చేసుకొనే అవకాశం లేదని స్పష్టం చేసింది. జేఈఈ మెయిన్స్ పరీక్షలు ఏప్రిల్ 2 నుంచి 9 వరకు జరుగనున్నాయి.

# ఎపి జెన్కో అద్భుత ప్రతిభ

### ఒకే రోజు 6160 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి

### అధికారులను అభినందించిన సిఎం చంద్రబాబు



**అమరావతి,మార్చి 13 రిపబ్లిక్ న్యూస్**

ఏపీ పవర్ జనరేషన్ కార్పొరేషన్ విజయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ఏపీ జెన్కో ఒకే రోజు 6160 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సాధించి సరికొత్త చరిత్ర సృష్టించిందని వ్యాఖ్యానించారు. ఈ నెల 11వ తేదీన, 6160 మెగావాట్ల ఉత్పత్తితో 93.19 శాతం సామర్థ్యాన్ని సాధించడం గొప్ప విషయమని తెలిపారు. ఈ రికార్డు ఒక్కరోజే సాధించడం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగానికి సాక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఘనత సాధించడంలో భాగస్వాములైన జెన్‌కో ఎ÷-లాంట్ల కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది, ఉన్నతాధికారులకు, శాఖా మంత్రికి, మొత్తం జెన్‌కో టీమ్‌కు సీఎం ప్రత్యేక అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వ 20 నెలల పాలనలో విద్యుత్ రంగం పుంజుకుని వెలుగులు జిమ్ముతోంది అనేందుకు ఈ ఘనత సాక్ష్యమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో జెన్‌కో సాధించే విజయాలు రాష్ట్రానికి మాత్రమే కాకుండా, దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఒకే రోజు 6160 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించటం జెన్‌కోకి చరిత్రాత్మక ఘనత అని వెల్లడించారు. ఈ విజయంతో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సృష్టించేందుకు సిద్ధమైందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

# ఇరాన్ వ్యూహాత్మక అడుగులు

### అమెరికాపై పట్టుకు వేగంగా కదులుతున్న పావులు -గల్ఫ్ దేశాలకు ప్రాణసంకటంగా ఇరాన్ దాడులు

**న్యూఢిల్లీ,మార్చి 13 రిపబ్లిక్ న్యూస్**

అమెరికా, ఇజ్రాయిల్ కలసి చేస్తున్న యుద్ధంతో ఇప్పుడు ప్రపంచం యావత్తూ అతలాకుతలం అవుతోంది. ప్రధానంగా ఇంధన సంక్షోభంలోకి నెట్టబడ్డాయి. ఈ యుద్ధం నుంచి వెన్నక్కి తగ్గలేక, ముందుకు వెళ్లలేక గింజుకుంటున్నాయి. ఈ యుద్ధంతో ఇజ్రాయిల్ పెద్దగా నష్టపోకున్నా, అమెరికా మాత్రం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. అలాగే ఇరాన్‌ను దెబ్బతీయాలన్న లక్ష్యం నెరవేరలేదు. అంతేగాకుండా ప్రజల మద్దతుతో ఇరాన్ మరింత బలంగా దాడులను తిప్పికొట్టడానికి సిద్ధం అవుతోంది. ఇది ఓ రకంగా అమెరికాకు పెద్ద నష్టం కానుంది. రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేసి కాళ్లూచేతులు కాల్చుకుంటోంది. ఇప్పుడు అమెరికాదీ అదే పరిస్థితి. ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ ప్రస్తుత హెచ్చరికలు అమెరికాకు గుణపాఠం కావాలి. అమెరికా, ఇజ్రాయెల్... ఇరాన్‌ల మధ్య యుద్ధం తీవ్రస్థాయి ప్రాదేశిక రాజకీయ సంక్షోభంగా మారింది. ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకూ, సముద్ర రవాణా మార్గాలకూ, అంతర్జాతీయ ఇంధన మార్కెట్లకూ విస్తరించడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధ వద్ద ఇరాన్ పట్టుతో ప్రపంచ దేశాలకు గమ్యం లేకుండా పోయింది. ఈ పరిస్థితిని అమెరికా అర్థం చేసుకునే స్థితిలో లేదు. ఇరాన్ అధినాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీని అమెరికా, ఇజ్రాయెల్‌లు హతమార్చడం ద్వారా ప్రత్యర్థి దేశపు బలాన్ని అంచనా వేయలేక పోయారు. అధినేతను తొలగిస్తే ఆ దేశాన్ని లొంగదీసుకోవాలన్న ఎత్తుగడలు దెబ్బతిన్నాయి. తమ అధినాయకుడి మరణం లేదా బలిదానం షియా వర్గాన్ని మరింత భీకర ప్రతిఘటనకు పురిగొల్పుతుంది. తమ అధినేత మరణం ప్రజల్లో ప్రతీకారేచ్ఛను పెంచుతుంది. దేశాన్ని బలహీనపరచే బదులు ప్రభుత్వానికి ప్రజల మద్దతును మరింత విస్తృతం చేస్తుంది. సైనిక దాడుల్లో సాధారణ పౌరులు మరణించడం ద్వారా అమెరికా తలనొప్పులు తెచ్చుకుంది. పలుప్రాంతాల్లో ప్రజాగ్రహాన్ని పెంచుతోంది. బాధితుల వివరాలు సామాజిక మాధ్యమాల్లో, పత్రికలూ టీవీ ఛానళ్లలో



వేగంగా ప్రసారమవుతూ అంతర్జాతీయ ప్రజాభిప్రాయాన్నీ, దౌత్య సంబంధాలనూ ప్రభావితం చేస్తున్నాయి. మరోవైపు, తనపై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడికి సహకరించిన ఇతర గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. ఖతార్, బహ్రెయిన్, కువైట్ తదితరాలపైనా... ముఖ్యంగా అక్కడి అమెరికా సైనిక స్థావరాలపైనా డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. ఇరాన్ నేరుగా అమెరికా భూభాగంపై దాడి చేయలేక పోవచ్చు కానీ, పశ్చిమాసియాలోని అమెరికా సైనిక వసతులను కకావికలం చేయగలదు. అందుకనే గల్ఫ్ దేశాలు ఇప్పుడు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఇలా జరుగుతందని అమెరికా ఊహించకపోవడం కూడా యుద్ధ వైఫల్యంగానే భావించాలి. ఓ రకంగా ఇరాన్ తెలివిగా అమెరికాను దెబ్బతీస్తోంది. అనేక గల్ఫ్ దేశాలు తమ విధానాలకు అనుగుణంగా అగ్రరాజ్య స్థావరాలకు ఆతిథ్యమిస్తున్నాయి. ఈ స్థావరాలు పశ్చిమాసియా అంతటా నిఘా కార్యకలాపాలు, నౌకాదళ మోహరింపులు, యుద్ధ విమానాల ప్రయాణాలకు వీలుకల్పిస్తున్నాయి. ప్రస్తుత యుద్ధంలో ఈ స్థావరాలపై ఇరాన్ గురిపెట్టడం ద్వారా అమెరికాను దెబ్బ కొట్టడంలో కృతకృత్యమయ్యిందనే చెప్పాలి. అందుకే ఇరాన్‌పై దాడి ద్వారా అమెరికా సాధించింది సున్నాయే కాక, ఈ యుద్ధంలో విజేత ఇరాన్ అనే చెప్పాలి. ఈ క్రమంలో తటస్థంగా ఉండాలని భావించిన దేశాలు కూడా ఇప్పుడు యుద్ధంలో ఇరుక్కుపోయే పరిస్థితి ఏర్పడింది. ఇంధన సరఫరా గొలుసులకు కేంద్రమైన పశ్చిమాసియా మొదటి నుంచీ అగ్రరాజ్యాల పోటీకి వేదికగా ఉంది. రష్యా, చైనాలకు ఇరాన్‌తో వ్యూహాత్మక సంబంధాలున్నాయి. అవి నేరుగా జోక్యం చేసుకోకున్నా- దౌత్య, ఆర్థిక మద్దతుతో ప్రభావితం చేస్తున్నాయి. హర్మూజ్ జలసంధి ఇరాన్ అదుపులో ఉండటం ఆ దేశానికి వ్యూహాత్మక బలంగా చూడాలి. అదే తమ ట్రంప్ కార్డు అని ఇరాన్ నూతన అధినేత కూడా వ్యాఖ్యానించారు. ఇకపోతే గల్ఫ్ పరిణామాలు భారతదేశంపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతున్నాయి. ఇండియా ముడి చమురు కోసం పశ్చిమాసియాపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. హర్మూజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలకు అంతరాయం కలగడంతో అది భారతదేశ ఇంధన భద్రతను, ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తోంది. అయితే ఇవన్నీ ఇప్పట్లో కలొఇక్కి వస్తాయని అనుకోవడానికి లేదు. ప్రత్యమ్నాయాలు చూసుకోవాల్సింద

# పెరిగిన బుకింగ్‌లు.. సరఫరాపై నిబంధనలు

### కట్టెలను ఆశ్రయిస్తున్న గృహస్థులు, హోటల్ నిర్వాహకులు -గ్యాస్ దొరక్క మూతపడుతున్న అనేక హోటళ్లు

**మార్చి 13 రిపబ్లిక్ న్యూస్**

యుద్ధం రోజురోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో గ్యాస్, పెట్రోలు, డీజిల్ సరఫరాలో మార్పులు జరుగుతున్నాయి. ఇప్పటికే మార్కెట్‌లో కమర్షియల్ సిలిండర్ల కొరత పెరిగింది. ఇదే పరిస్థితి మరికొద్ది రోజులుంటే హోటళ్లు మూసివేయాల్సి వస్తుందని యాజమాన్యాలు ఇప్పటికే ప్రకటించాయి. అయితే డిమాండ్‌కు సరిపడా కమర్షియల్ సిలిండర్లు లేకపోవడం, సరఫరా చేసే అవకాశాలు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడినట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం ఈ ప్రభావం గృహ కనెక్షన్లపైనా స్పష్టంగా కనిపిస్తున్నది. ఎల్పీజీ కొరత లేదని అధికారులు చెబుతున్నా.. కొరత ఉంటుందనే వార్తలు వెలువడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వినియోగదారులు భయాందోళనకు గురవుతున్నారు. సిలిండర్లు బుక్ చేసేందుకు పోటీ పడుతున్నారు. ఈక్రమంలో బుకింగ్‌ల సంఖ్య ఒక్కసారిగా పెరుగుతున్నది. గడిచిన నాలుగు రోజులుగా రోజుకు 25వేల పైచిలుకు బుకింగ్ అవుతున్నట్టు ఆయా గ్యాస్ కంపెనీలు ఏజెన్సీల ద్వారా తెలుస్తున్నది. గతంలో ఒక సిలిండర్ పూర్తయిన తర్వాత బుక్ చేసుకునేవారు. ప్రస్తుతం సిలిండర్ పూర్తి కాకముందే ముందు జాగ్రత్తగా గ్యాస్ బుక్ చేసుకుంటున్నారని నిర్వాహకులు చెబుతున్నారు. అయితే డిమాండ్‌కు అనుగుణంగా గ్యాస్ సరఫరా లేక బుక్ కావడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. సరఫరా విషయంలో ఇప్పటికే కంపెనీలు, ఏజెన్సీలు పలు నిబంధనలు పెట్టాయి. ఒక సిలిండర్ కనెక్షన్ ఉన్న వారు 21 రోజుల తర్వాత బుక్ చేసుకోవాలని, అలాగే రెండు సిలిండర్లు ఉన్న వారు 30 రోజుల తర్వాత బుక్ చేసుకోవాలని సూచిస్తున్నాయి. ఆ ప్రకారం బుక్ చేసినా సీరియల్ సంఖ్యను బట్టి డెలివరీ ఉంటుందని



చెబుతున్నాయి. ఈ నిబంధన ఉమ్మడి కుటుంబాలు, ఎక్కువ కుటుంబ సభ్యులున్న కుటుంబాలకు ఇబ్బందిగా మారుతున్నట్టు తెలుస్తున్నది. ప్రస్తుతానికి గ్యాస్ కొరత లేదని, కానీ, నిబంధనలు మాత్రం అమలు చేయక తప్పదని ఉమ్మడి జిల్లాలోని పౌరసరఫరా అధికారులు స్పష్టం చేస్తున్నారు. నిజానికి ఇంకా వీలైనంత ఎక్కువ విక్రయించడానికి ఇన్నాళ్లూ ఆయా కంపెనీలు బంకు యజమానులకు వివిధ రకాల స్కీంలను అమలు చేశాయి. కానీ, మూడు రోజులుగా ఆ స్కీములను ఎత్తివేశాయి. దీనికి కారణం ఆయా కంపెనీలు వీలైనంత మేరకు.. డీజీల్ విక్రయాలను తగ్గించే దిశగానే ఆలోచనలు చేస్తున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పరిశ్రమలను డీజిల్ కొరత వెంటాడుతున్నది. వాహనాలపై కూడా ఇప్పుడిప్పుడే ప్రభావం చూపుతున్నట్టు తెలుస్తున్నది. పరిస్థితి ఇలానే ఉంటే మరో మూడు నాలుగురోజుల్లో డీజిల్ ప్రభావం ప్రారంభమయ్యే అవకాశాలు ఉంటాయని యజమానులు చెబుతున్నారు.ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత లేదంటూ చమురు సంస్థలు ప్రకటనలు చేస్తున్నాయి. గ్యాస్ కనెక్షన్‌దారులకు స్వయంగా మెసేజ్‌లు సైతం పంపిస్తూ అప్రమత్తం చేస్తున్నాయి. అవసరానికి తగిన మొత్తంలో సిలిండర్ల సరఫరా ఉందని చెబుతున్నారు. క్షేత్ర స్థాయిలో కాసులకు కక్కుర్తి పడుతోన్న గ్యాస్ ఏజెన్సీలు భిన్నంగా ప్రవర్తిస్తున్నాయి. కొరత ఉందంటూ ప్రచారం చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని ఎల్పీజీ వినియోగదారులు ఆరోపిస్తున్నారు. సిలిండర్ బుకింగ్ చేసేందుకు క్యాష్ మాత్రమే తీసుకుంటుండటం అనుమానాలకు తావిస్తోంది. వారం క్రితం వరకు ఎల్పీజీ సిలిండర్ ధర రూ.928.50 ఉండగా రూ.60 పెంపుదలతో రూ.988కి చేరింది. వంటింట్లో సిలిండర్ అత్యవసరం కావడంతో రూ.వేయి వెచ్చిస్తున్నప్పటికీ సిలిండర్లు ఇంటికి చేరడం లేదు. ఇంట్లో పొయ్యి వెలిగించడమే గగనమైంది. సిలిండర్ బుక్ చేసేందుకు కొరత పేరుతో రూ.50 నుంచి రూ.100 వరకు గ్యాస్ ఏజెన్సీలు వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. బుకింగ్ చేసుకున్న తర్వాత ఇంటికి సిలిండర్ చేర్చేందుకు సైతం సతాయిస్తున్నాయి. రద్దీ ఎక్కువగా ఉందంటూ తప్పించుకుంటుండడంతో అదనంగా డబ్బులు ఇచ్చిన వారికే సరఫరా చేస్తున్నట్లుగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాణిజ్య సిలిండర్ల సరఫరా భారీగా క్షీణించింది. చమురు సంస్థల నుంచి డిమాండ్‌కు సరిపడా రాకపోవడంతో హోటళ్లు స్వచ్ఛందంగా మూసేస్తున్నారు. వ్యాపారాలు బంద్ చేసుకుని మిన్నకుండిపోతున్నారు. హోటళ్లు మూత పడటంతో ఉపాధి దెబ్బతిని కార్మికులు విలవిల్లాడుతున్నారు. మరోవైపు వివాహాల సీజన్ కావడంతో వాణిజ్య సిలిండర్ల కొరత ప్రభావం సెగలు పుట్టిస్తోంది. కట్టెల వంటపైనే వివాహాల్లో భోజనాలు రెడీ చేస్తున్నారు. ఒక్కసారిగా కట్టెలకు డిమాండ్ పెరుగుతుండటంతో వాటి ధరలు సైతం పెరిగినట్లుగా తెలుస్తోంది. కిరాయి ఇంట్లో జీవనం సాగించే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి.

# శ్రీశైలంలో భక్తులపైకి దూసుకెళ్లిన బొలెరో

### అప్రమత్తం కావడంతో తప్పిన ముప్ప

**శ్రీశైలం,మార్చి 13 రిపబ్లిక్ న్యూస్** శ్రీశైల మహాక్షేత్రంలోని టోల్ గేట్ వద్ద భక్తులపైకి బొలెరో వాహనం అదుపుతప్పి దూసుకెళ్లింది. వాహనం బ్రేక్ ఫెయిలై కూడలి వద్ద కొందరు కన్నడ భక్తులను ఢీకొడుతూ ముందుకెళ్లింది. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. వీరిని దేవస్థానం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ఉగాది మహోత్సవాలను పురస్కరించుకొని ఆలయానికి అధిక సంఖ్యలో కన్నడ భక్తులు వస్తున్నారు. ఈ క్రమంలో కొందరు గాయపడ్డారు. బొలెరో దూసుకు వస్తుండడం గమనించి భక్తులు పక్కకు తప్పుకోవడంతో ముప్పు తప్పింది.



# ఎన్జీవో ఎస్ కాలనీ నారాయణ పాండే హైస్కూల్లో

# ఘనంగా ఈద్ కిట్ల పంపిణీ..!

## -పేదలకు అండగా నిలవడమే నిజమైన పండుగ.

**నంద్యాల ఫిబ్రవరి 13( రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలోని నారాయణ పాండే హైస్కూల్ అధ్యక్షులు వి.ఖాజా హుస్సేన్ మరియు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకూబ్ పాఠశాల కరస్పాండెంట్ ఇషాక్ వలి ఆధ్వర్యంలో ఈద్ కిట్ ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈఇమామ్ వఖాతిబ్ హాఫీజ్ షేక్ హిదాయతుల్లా సాహెబ్ మరియు మౌలానా బషీర్ అహ్మద్ పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకూబు మాట్లాడుతూ రంజాన్ పండగని పురస్కరించుకొని ఆదాయం రెండున్నర పర్సెంట్ జకాత్ రూపంలో తీసి నటువంటి నిధి ద్వారా ఈద్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. పండగని సుఖసంతోషాలతో ఆనందదాయంగా జరుపుకోవాలని అల్లా ఆదేశాల మేరకు మా నారాయణ పాఠశాలలో గత నాలుగు సంవత్సరాలు నుండి దాదాపుగా 250 మంది పేదలు వితంతువులకు ఈ కిట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కిట్ల ఉద్దేశం అల్లా ఆదేశాల మేరకు నిరుపేదలు కూడా పండుగ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఇవ్వడం జరిగింది. ఇందులో దాదాపుగా 13 రకాల వస్తువులను కిట్ రూపంలో ఇవ్వడం జరిగింది. ముఖ్యఅతిథి అయినటువంటి ఈఇమామ్ వఖాతిబ్ హాఫీజ్ షేక్ హిదాయతుల్లా సాహెబ్ మాట్లాడుతూ పాఠశాలలో ఈద్ కిట్ల పంపిణీ గత నాలుగు సంవత్సరాలుగా డాక్టర్



యాకూబ్ మరియు ఇషాక్ వలి వీరిద్దరి ఆధ్వర్యంలో పాఠశాలలో దాదాపుగా 500 కిట్లను పంపిణీ చేయడం జరిగింది అని వీరు చేసినటువంటి యొక్క గొప్ప కార్యానికి ఆ అల్లా యొక్క దువా దీవెనలు ఎల్లప్పుడూ వీరితో ఉండాలని, వీరు మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాలని చెప్పడం జరిగింది. మౌలానా బషీర్ అహ్మద్ మాట్లాడుతూ యొక్క రంజాన్ నెల చాలా పవిత్రమైనదని ఈ నెలలో చాలామంది దానధర్మాలు చేసి అల్లా యొక్క కృపకు పాత్రులు అవుతారని ఈ నెలలో ప్రతి ముస్లిం కూడా ఉపవాసాలు నమాజ్ చేసి ఖురాన్ పటించడం జరుగుతుందని, అదేవిధంగా జకాతు ఇవ్వడం ద్వారా పేద ప్రజలకు వాళ్లు కూడా సుఖ సంతోషాలతో పండగ జరుపుకుంటారని చెప్పడం జరిగింది. పాఠశాల యాజమాన్యం కేవలం ధార్మికంగా ఆధ్యాత్మికంగా కాకుండా విద్యాపరంగా కూడా పాఠశాలలో ఉన్నతమైన విద్యని పిల్లలకు అందిస్తున్నారని ఎవరైనా పేద విద్యార్థులు ఉంటే వారికి ఫీజులో రాయితీ కూడా ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తాహేరా సుల్తానా హెయిర్ సుల్తాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ మెంబర్ వి.యూసుఫ్, సాయి వాణి పాఠశాల కరస్పాండెంట్ హుస్సేన్ బాషా మరియు నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది

# వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

## ఎల్పీజీ గ్యాస్ ధరల పెంపుపై జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్

**నంద్యాల, బ్యూరో మార్చి 13 (రిపబ్లిక్ న్యూస్):**



నంద్యాల జిల్లాలోని గ్యాస్ వినియోగదారులకు తెలియజేయడమేమనగా, ఆయిల్ కంపెనీల నుండి అందిన సమాచారం మేరకు డొమెస్టిక్ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరపై అదనంగా రూ.60/- కమర్షియల్ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరపై అదనంగా రూ.115/- పెంపు జరిగినట్లు తెలియజేయబడిందని జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల వద్ద తగినంత గ్యాస్ నిల్వలు ఉన్నందున గ్యాస్ వినియోగదారులు ఎటువంటి ఆందోళనకు గురికావలసిన అవసరం లేదని తెలిపారు. అవసరానికి మించిన అదనపు బుకింగ్స్ చేయకుండా వినియోగదారులు సహకరించాలని కోరారు. అలాగే గృహ వినియోగం కోసం కేటాయించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను హోటల్స్, టిఫిన్ సెంటర్లు లేదా ఇతర వాణిజ్య అవసరాలకు విక్రయించినట్లు తెలిసిన పక్షంలో, సంబంధిత వినియోగదారుల గ్యాస్ సబ్సిడీ నిలిపివేయడమే కాకుండా వారి గ్యాస్ కనెక్షన్ రద్దు చేయుటకు తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇక ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లించకుండా కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వారి లైసెన్సులు కూడా రద్దు చేయబడతాయని తెలిపారు. అదేవిధంగా, గ్యాస్ డెలివరీ సమయంలో వినియోగదారులు బిల్లులో పేర్కొన్న మొత్తానికి మించి డెలివరీ బాయ్స్‌కు ఎటువంటి అదనపు చెల్లింపులు చేయవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎవరైనా డెలివరీ సిబ్బంది వినియోగదారులతో అమర్యాదగా ప్రవర్తించినా లేదా బిల్లులో ఉన్న మొత్తానికి మించి డబ్బులు డిమాండ్ చేసినా వెంటనే సంబంధిత పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దారు, మండల తహశీల్దారు, జిల్లా పౌరసరఫరాల అధికారి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1967 కు ఫిర్యాదు చేయవలసిందిగా జాయింట్ కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు

## తప్పుడు ప్రచారాలు, ద్వేషపూరిత పోస్టులపై కేసులు నమోదు

### - కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరిక

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 13)**



సోషల్ మీడియా వేదికలపై ప్రముఖులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, అసత్య ప్రచారాలు చేయడం మరియు వ్యక్తుల గౌరవానికి భంగం కలిగించే పోస్టులు చేయడం చట్టవిరుద్ధమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో తప్పుడు వార్తలు, ద్వేషపూరిత వ్యాఖ్యలు లేదా అసభ్యకర పోస్టులు చేసినట్లయితే వాటిని గుర్తించి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు చేశారు. సోషల్ మీడియాలో ఏ సమాచారం వచ్చినా నిజానిజాలు తెలుసుకున్న తర్వాత మాత్రమే షేర్ చేయాలని సూచించారు. అసత్య ప్రచారాలు చేయడం, ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం చట్టపరంగా శిక్షార్హమని స్పష్టం చేశారు.ఇతరుల వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసే పోస్టులు, కామెంట్లు చేయకూడదని, సామాజిక విభేదాలు లేదా మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ షేర్ చేయకూడదని సూచించారు.అనుమానాస్పద లేదా అనుచిత పోస్టులు గమనించిన వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ విభాగానికి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించి సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

# కవయిత్రి మొల్లమాంబ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

## రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

### జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్






**నంద్యాల, బ్యూరోమార్చి, 13 (రిపబ్లిక్ న్యూస్):**
కవయిత్రి మొల్లమాంబ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తి పొందాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కవయిత్రి మొల్ల జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి జగ్గయ్య వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ రామాయణాన్ని అతి సులువైన పదాలతో తెలుగులో రాసి తన సరళమైన పదజాలాన్ని అందరూ మెచ్చేలా రచించిన కవయిత్రి మొల్ల అని కొనియాడారు. ఆమె రాసిన రామాయణం 'మొల్ల రామాయణం'గా ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రిగా కూడా ఆమె ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిందన్నారు. అందుకే ప్రభుత్వం ఇప్పుడు మొల్ల జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించేలా అధికారిక ఉత్తర్వులు విడుదల చేయడం జరిగిందన్నారు. మొల్ల అసలు పేరు ఆతుకూరి మొల్లమాంబ. ఆమె 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి. తెలుగులో తాను రాసిన రామాయణం మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందింది. ఈమె కుమ్మరి కుటుంబంలో జన్మించింది. మొల్ల శ్రీ కృష్ణదేవరాయల సమయంలోనిదని కూడా ప్రసిద్ధి. ఇక మొల్ల రచనలను చదివినవారు మొల్ల రచనా శైలి చాలా సరళమైందని, రమణీయంగా ఉంటాయన్నారు. మొల్ల రామాయణం మొత్తం ఆరు కాండాలలో 871 పద్యాలతో కూడుకుందని, ఈ కావ్యాన్ని మొల్ల కేవలం ఐదు రోజులలో వ్రాయడం జరిగిందన్నారు. మొల్ల రచన ఆనాటి పద్ధతికి విరుద్ధంగా వాడుక భాషకు దగ్గరగా ఉండేదన్నారు.

# ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు



**నంద్యాల క్రైం, మార్చి 13, (రిపబ్లిక్ న్యూస్):**





పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ప్రముఖ కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవయిత్రి మొల్ల చిత్రపటానికి స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి పూలమాల వేసి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆతుకూరి మొల్లమాంబ (కవయిత్రి మొల్ల) 16వ శతాబ్దంలో కడప జిల్లా గోపవరం గ్రామం నందు సామాన్య కుటుంబంలో జన్మించింది. మొదటి మహిళా కవయిత్రిగా స్వతంత్ర రచనలకు మార్గం వేసింది. కవయిత్రి మొల్లగారు తన అద్భుత ప్రతిభతో 'మొల్ల రామాయణాన్ని' అతి సులువైన పదాలతో అందరికి అర్థమగురీతిలో తెలుగులో రాసి ముద్దులయ్యేలా చేసింది. ఆమె రాసిన రామాయణం 'మొల్ల రామాయణం'గా ఎంతో ప్రసిద్ధి చెందింది. రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రిగా కూడా ఆమె ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచింది. ఎటువంటి రాజపోషణ లేకుండా, కేవలం భక్తితో ఆమె చేసిన సాహిత్య కృషి నేటి తరానికి, ముఖ్యంగా మహిళా సాధికారతకు గొప్ప స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్, బాబు, ఆర్ఎస్ఐలు ఉమామహేశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు జిల్లా పోలీస్ పరిపాలన విభాగం అధికారులు కృష్ణారెడ్డి, ఖాదర్ వలీ, సిబ్బంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు

## ఆత్మవిశ్వాసం, సమయపాలనతో పరీక్షలను ఎదుర్కోవాలి - జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా

**నంద్యాల, బ్యూరోమార్చి 13 (రిపబ్లిక్ న్యూస్):**
మార్చి నెలలో నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న జిల్లాలోని సుమారు 25,035 మంది విద్యార్థులకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుభాకాంక్షలు తెలిపారు. విద్య మనిషిని ఎక్కడైనా గౌరవనీయుడిగా నిలబెడుతుందని పేర్కొంటూ, పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలి మెట్టు అని ఆమె అన్నారు.

**సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలి**
పరీక్షల ముందు మరియు పరీక్షల మధ్య ఉన్న సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని పాఠాలను పునశ్చరణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమయపాలనతో చదువుకు ప్రణాళిక రూపొందించుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.

**ఆత్మవిశ్వాసమే విజయానికి మూలం**
విద్యార్థులు తమపై నమ్మకం ఉంచుకుని ధైర్యంగా పరీక్షలను ఎదుర్కోవాలని కలెక్టర్ అన్నారు. చిన్న చిన్న సమస్యలు ఎదురైనా దిగులు పడకుండా పట్టుదలతో



ముందుకు సాగితే విజయం సాధించగలరని సూచించారు.

**చక్కటి చేతిరాతతో సమాధానాలు రాయాలి**
పరీక్షల సమయంలో ప్రశ్నలను పూర్తిగా అర్థం చేసుకుని స్పష్టంగా, చక్కటి చేతిరాతతో సమాధానాలు రాయాలని ఆమె సూచించారు. ఇలా రాయడం ద్వారా మూల్యాంకనం చేసే వారికి సమాధానాలు సులభంగా అర్థమై మంచి మార్కులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

**ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి**
పరీక్షల సమయంలో విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు పౌష్టికాహారం తీసుకోవడం, తగినంత నిద్ర తీసుకోవడం ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉంటే పరీక్షలను మరింత సమర్థవంతంగా రాయగలరని తెలిపారు.
జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి. జిల్లాలోని విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఆనందాన్ని కలిగించడంతో పాటు నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా ఆకాంక్షించారు. విద్యార్థులందరికీ విజయాన్ని కోరుతూ ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

# పాత రుసుములతోనే ట్రేడ్ లైసెన్స్ చెల్లించుకునే అవకాశం

## ఈ నెల 31 వరకు గడువు వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ పి. విశ్వనాథ్ సూచన

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 13)**కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ రుసుములను పాత ధరల ప్రకారమే చెల్లించుకునే వెసులుబాటును కల్పించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. నగరంలోని వ్యాపారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నిర్ణీత గడువులోగా ట్రేడ్ లైసెన్స్ రుసుములు చెల్లించాలని సూచించారు.ట్రేడ్ లైసెన్స్ రుసుముల తగ్గింపుపై గత నెల 6వ తేదీన మంత్రి టీజీ భరత్ నిర్ణయం తీసుకుని, తగ్గించే అంశంపై ప్రభుత్వానికి లేఖ రాసినట్లు కమిషనర్ తెలిపారు. అనంతరం పరిపాలన అనుమతులు, సాంకేతిక



సమస్యలను పరిష్కరించిన తర్వాత ప్రస్తుతం పాత ధరల ప్రకారమే రుసుములు వసూలు చేసే విధంగా వెసులుబాటు కల్పించినట్లు చెప్పారు.ఈ నెల 31వ తేదీ వరకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందని, ఆ తరువాత ట్రేడ్ లైసెన్స్ రుసుములు అపరాధ రుసుముతో చెల్లించాల్సి ఉంటుందని కమిషనర్ పి. విశ్వనాథ్ స్పష్టం చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com